

# హోసన్నా

# ఆనంద కీర్తనలు

# హోసన్నా సంగీత సేవ

**1 దిన 6: 32**

క్రీస్తునందు ప్రియులకు నా హృదయ పూర్వకమైన వందనాలు.

నా హృదయ స్పందనల మధ్య ధ్వనించిన రాగాలాపనలు కృపావాక్యముతో పెనవేసుకొని 'సంగీత సేవ'గా మీ మధ్య ఇలా ప్రత్యక్షమైయింది.

కొన్ని పాటలు కన్నీటి లోయల్లో, మరికొన్ని కృతజ్ఞతా శిఖరాలలో పుట్టాయి. కృపను గూర్చి పదే పదే పాడు కోవడమే నా అతిశయంగా మారింది.

గత కాలంలో మరుగునపడిన కొన్ని పాటలను నేనేగాక నాతో పరిచర్యలో పాలిభాగస్తులైన వారు రచించిన పాటలు ,

సంఘమునకు క్షేమము కలుగజేయగా వాటిని కూడా ఇందు పొందుపర్చు చున్నాను. యేసయ్య పుట్టినప్పుడు పరలోక సైన్య సమూహాలు స్తుతి కీర్తనలు పాడారు (లూకా 2:14).

యేసయ్య సిలువకు వెళ్ళే రోజుల్లో శిష్యులతో కలిసి కీర్తనలు పాడుచూ ఒలీవ కొండకు వెళ్ళారు (మార్కు 14:26).

పౌలు సీలలు పాటలు పాడినపుడు జైలు పునాదులు కదిలాయి, సంకెళ్ళు తెంచబడ్డాయి (అ.కా 16:25). అసలు క్రైస్తవ్యంలో వున్న ప్రత్యేకత ఏమిటంటే, పిల్లలు పుట్టినా పాటలు పాడుతారు, మనుషులు చనిపోయినా పాటలు పాడుతారు. నిరీక్షణ లేని ఇతరుల వలె ఏడ్చి ప్రలాపించరు.

మన పితామహులెందరో అనేక కీర్తనలు వ్రాసారు. ఆ పాటలు ఈనాడు పాడుకున్నాభక్తి రసాలు ప్రవహిస్తూనే ఉన్నాయి. పాటలు పాడుతూ ఆరాధిస్తున్నప్పడే పరిశుద్ధాత్మ అగ్ని హృదయాలలోకి దిగి రావాలి. ఆత్మతోను సత్యముతోను ఆరాధించే ఆరాధన ప్రతి సంఘములోను ప్రారంభం కావాలి. ఈ పాటలు మీ ఆత్మీయ ఎదుగుదలకు తోడ్పడాలని నా ఆకాంక్ష.

ఇట్లు

మీ **ఏసన్న**

| | |
|---|---|
| అగ్ని మండించు | 95 |
| అడగక మునుపే | 160 |
| అత్యున్నత సింహాసనం | 125 |
| అదిగదిగో | 155 |
| అనాదిలో | 48 |
| అనురాగాలు | 174 |
| అబ్రహాము దేవుడవు | 76 |
| అల్ఫా ఒమేగయైన | 179 |
| ఆకాంక్షతో | 71 |
| ఆత్మ పరిశుద్ధాత్ముడా | 170 |
| ఆదరణ కర్తవు | 69 |
| ఆనంద యాత్ర | 9 |
| ఆనందం యేసుతో | 39 |
| ఆనందమే | 37 |
| ఆనందమే పరమానందమే | 129 |
| ఆనందింతు నీలో | 81 |
| ఆరని ప్రేమ ఇది | 102 |
| ఆర్భాటముతో | 178 |
| ఆశ్చర్య కరుడా | 33 |
| ఆశ్చర్యకరుడా నీదు కృపా | 62 |
| ఆశ్రయదుర్గమా | 165 |
| ఆశ్రయదుర్గము నీవని | 152 |
| ఇంతగ నన్ను | 72 |
| ఉత్సాహగానము | 140 |
| ఊహల ఊట | 60 |
| ఎగురుచున్నది | 11 |
| ఎన్నెన్నో మేళ్లను | 141 |
| ఎవరు సమీపించలేని | 138 |
| ఎవరున్నారు | 61 |
| ఏమని వర్ణింతు | 29 |
| ఓ ప్రభువా | 23 |
| కలవర పడి | 56 |
| కలువరి గిరిలో | 108 |
| కృపయే నేటి వరకు | 44 |
| కృపలను తలంచుచు | 105 |
| కృపా సత్య | 80 |
| కృపానిధి | 42 |
| కృపామయుడా | 8 |
| చూచుచున్న | 142 |
| జీవించుచున్నది | 183 |
| జుంటి తేనె | 126 |
| జ్యోతిర్మయుడా | 67 |
| తేజోవాసుల | 32 |
| త్రియేక దేవుడైన | 151 |
| దయగల హృదయుడవు | 180 |
| దేవా నా ఆర్త | 164 |
| దేవా నా దేవుడవు | 36 |
| దేవా నీ కృప | 112 |
| నజరేయుడా | 116 |
| నను విడువక | 57 |

నమ్మి నమ్మి 121
నా అర్పణలు 143
నా కెంతో ఆనందం 92
నా గీతారాధనలో 132
నా జీవం 24
నా జీవిత భాగ 110
నా జీవితం నీ కంకితం 65
నా జీవితాన కురిసెనే 144
నా దీపము 96
నా ప్రాణ ఆత్మ 55
నా ప్రాణ ప్రియుడవు 18
నా ప్రాణ ప్రియుడా 30
నా ప్రాణమా 128
నా ప్రార్థనలన్ని 145
నా ప్రియుడా 13
నా ప్రియుడు యేసు 45
నా మార్గము నకు 97
నా యెదుట నీవు 73
నా యేసయ్యా నా స్తుతి 111
నా యేసయ్యా నీ దివ్య 135
నా యేసు రాజా 54
నా విమోచకుడా 94
నా వేదనలో 40
నా స్తుతి పాత్రుడా 46
నా స్తుతులపైన 162
నా హృదయాన 123
నాలోన అణువణున 171
నిండు మనస్సుతో 176
నిత్యాశ్రయ దుర్గమైన 133
నిత్యుడగు 52
నిత్యుడా నీ సన్నిధి 31
నిన్న నేడు 136
నిరంతరం 122
నీ కృప నిత్యముండును 147
నీ కృప బాహుళ్యమే 53
నీ కృపా నాకు చాలును 82
నీ ప్రేమే నన్ను 83
నీ బాహు బలము 177
నీ ముఖము మనోహరము 109
నీటివాగుల కొరకు 20
నీతి న్యాయములు జరిగించు 184
నీవుగాక 137
నూతన ఎరుశాలేము 10
నూతన యెరూషలేమ్ 58
నే నెందుకని 117
నేడో రేపో 51
నేను యేసును చూచే 127
నేను వెళ్ళే మార్గము 15
పదివేలలో 106
పరుగెత్తెదా 139

| | |
|---|---|
| పాడనా! | 157 |
| పాడెద నేనొక | 68 |
| పోరాటం | 43 |
| ప్రభువా నీ కలువరి | 163 |
| ప్రభువా నీ సముఖం | 50 |
| ప్రభువా నీలో | 27 |
| ప్రవహించుచున్నది | 134 |
| ప్రాణేశ్వర | 19 |
| ప్రేమమయా | 38 |
| ప్రేమా ప్రేమా | 100 |
| ప్రేమామృతం | 89 |
| భూమ్యాకాశములు | 115 |
| మనసా నీ ప్రియుడు | 148 |
| మనసెరిగిన | 130 |
| మహాఘనుడవు | 154 |
| మహిమ స్వరూపుడా | 41 |
| మహోన్నతుడా | 17 |
| మాధుర్యమే | 28 |
| యుద్ధ వీరులం | 63 |
| యూదా స్తుతి | 114 |
| యెడబాయని | 78 |
| యెహోవాయే నా కాపరి | 98 |
| యేసయ్యా నను కోరుకున్న | 172 |
| యేసయ్యా నా నిరీక్షణ | 59 |
| యేసయ్యా నా ప్రియా | 16 |
| యేసయ్యా నా హృదయ | 91 |
| యేసయ్యా నా హృదయాభి | 118 |
| యేసయ్యా నీ కృపా | 90 |
| యేసయ్యా నీవే నాకని | 79 |
| యేసు అను నామమే | 34 |
| యేసు రక్తము | 88 |
| రక్తం యేసు రక్తం | 104 |
| రాజ జగమెరిగిన | 119 |
| రాజాధి రాజ | 168 |
| రాజుల రాజు | 21 |
| రాజుల రాజుల రాజు | 87 |
| లెమ్ము తెజరిల్లుము | 156 |
| వందనము | 26 |
| వందనాలు వందనాలు | 153 |
| వర్ధిల్లెదము | 120 |
| విజయ గీతము | 149 |
| వినలేదా నీవు | 103 |
| విశ్వాసము లేకుండా | 131 |
| వీనులకు విందులు | 93 |
| వేల్పులలో బహు ఘనుడా | 182 |
| శాశ్వత కృపను | 22 |
| శాశ్వతమైనది నీతో నాకున్న | 159 |
| శాశ్వతమైనది నీవు నాయెడ | 14 |
| శ్రీమంతుడా | 74 |
| షారోను వనములో | 169 |

| | |
|---|---|
| సద్గుణ శీలుడా | 173 |
| సన్నుతించెదను | 84 |
| సరిరారేవ్వరు | 113 |
| సర్వయుగములలో | 167 |
| సర్వలోక నివాసులారా | 166 |
| సర్వాంగ సుందరా | 85 |
| సర్వాధికారివి | 161 |
| సర్వోన్నతుడా | 25 |
| సాగిపోదును | 150 |
| సాత్వీకుడా | 175 |
| సిలువలో ఆ సిలువలో | 101 |
| సిలువలో నీ రూపమే | 99 |
| సిలువలో వ్రేలాడే | 70 |
| సీయోను రారాజు | 146 |
| సీయోనులో | 124 |
| సీయోనులో నా యేసుతో | 64 |
| సుగుణాలా సంపన్నుడా | 107 |
| సూర్యుని ధరించి | 66 |
| సృష్టి కర్తవైన | 181 |
| స్తుతి గానమా | 77 |
| స్తుతి గానమే పాడనా | 158 |
| స్తుతి పాత్రుడా | 12 |
| స్తుతి సింహాసనా | 47 |
| స్తుతి స్తోత్రములు | 75 |
| స్తుతికి పాత్రుడా | 49 |
| హల్లెలుయా యేసయ్యా | 35 |
| హాల్లెలూయా ప్రభు | 86 |

# 1. కృపామయుడా

పల్లవి|| కృపామయుడా - నీలోనా
నివసింప జేసినందునా
ఇదిగో నా స్తుతుల సింహాసనం - నీలో

చ|| ఏ అపాయము నాగుడారము సమీపించనియ్యక
నా మార్గములన్నిటిలో నీవే
నా ఆశ్రయమైనందున ||కృపా ||

చ|| చీకటి నుండి వెలుగులోనికి
నన్ను పిలిచిన తేజోమయా
రాజవంశములో - యాజకత్వము చేసెదను ||కృపా||

చ|| నీలో నిలిచి ఆత్మఫలములు
ఫలించుట కొరకు
నాపైన నిండుగా - ఆత్మా వర్షము కుమ్మరించు ||కృపా||

చ|| ఏ యోగ్యత లేని నాకు
జీవకిరీట మిచ్చుటకు
నీ కృప నను వీడక - శాశ్వత కృపగా మారెను ||కృప||

# ౭. ఆనంద యాత్ర

పల్లవి|| ఆనందయాత్ర ఇది ఆత్మీయ యాత్ర
యేసుతో నూతన యేరూషలేము యాత్ర - మన

చ|| యేసుని రక్తము పాపముల నుండి విడిపించెను
వేయినోళ్ళతో స్తుతియించినను తీర్చలేము ఆ రుణమును
||ఆనంద||

చ|| రాత్రియు పగలును పాదములకు రాయి తగులకుండ
మనకు పరిచర్య చేయుటకొరకై
దేవదూతలు మనకుండగా ||ఆనంద||

చ|| ఆనందం ఆనందం యేసుని చూసే క్షణం ఆసన్నం
ఆత్మానంద భరితులమై
ఆగమన కాంక్షతో సాగెదం ||ఆనందం||

## 3. నూతన యేరూషలేము

పల్లవి|| నూతన యేరూషలేము - పట్టణము
పెండ్లికై - అలంకరించబడుచున్నది

చ|| దైవ నివాసము మనుషులతో - కూడా ఉన్నది
వారాయనకు - ప్రజలై యుందురు
ఆనంద — ఆనంద - ఆనందమే ||నూతన||

చ|| ఆదియు నేనే - అంతము నేనై యున్నాను
దుఃఖము లేదు - మరణము లేదు
ఆనంద - ఆనంద - ఆనందమే ||నూతన||

చ|| అసహ్యమైనది - నిషిద్ధమైనది చేయువారు
ఎవ్వరు దానిలో - లేనే లేరు
ఆనంద - ఆనంద - ఆనందమే ||నూతన||

చ|| దేవుని దాసులు - ఆయనను సేవించుదురు
ముఖ దర్శనము - చేయుచునుందురు
ఆనంద - ఆనంద - ఆనందమే ||నూతన||

చ|| సీయోనులో - గొఱ్ఱె పిల్లయే మూలరాయి
సీయోన్ పర్వతం - మీదయు ఆయనే
ఆనంద - ఆనంద - ఆనందమే ||నూతన||

## 4. ఎగురుచున్నది

పల్లవి|| ఎగురుచున్నది విజయపతాకం
యేసురక్తమే మా జీవిత విజయం
రోగ దుఃఖ వ్యసనములను తీసివేయును
సుఖ జీవనం చేయుటకు శక్తినిచ్చును
రక్తమే - రక్తమే - రక్తమే – యేసు రక్తమే
రక్తం జయం యేసు రక్తమే జయం

చ|| యేసుని నామం నుచ్చరింపగనే
సాతనుని సైన్యము వణకు చున్నది
వ్యాధుల బలము నిర్మూలమైనది
జయం పొందెడు నామము నమ్మినప్పుడే ||రక్తమే||

చ|| దయ్యపు కార్యాలను గెలిచిన రక్తం
ఎడతెగకుండగా మనము స్మరణ చేయుదం
పాపపు క్రియలన్నిటిని చెదరగొట్టిన
క్రీస్తుని సిలువను మనము అనుసరించెదం ||రక్తమే||

చ|| మా ప్రేమ వైద్యుడా ప్రాణనాధుడా
ప్రీతితోను నీ హస్తము చాపుము దేవా
నీ పాదపద్మముపై చేరియున్న ప్రజలను
స్వస్తపరచుము తండ్రి ఈ క్షణమందే ||రక్తమే||

# 5. స్తుతి పాత్రుడా

పల్లవి|| స్తుతిపాత్రుడా - స్తోత్రార్హుడా
స్తుతులందుకో - పూజార్హుడా
ఆకాశమందు నీవు తప్ప - నాకేవరున్నారు నా ప్రభు

చ|| నా శత్రువులు - నను తరుముచుండగా
నాయాత్మ నాలో - కృంగెనే ప్రభూ
నా మనసు నీ వైపు - త్రిప్పిన వెంటనే
శత్రువుల చేతినుండి - విడిపించినావు - కాపాడినావు
||స్తుతి||

చ|| నా ప్రాణ స్నేహితులు - నన్ను చూసి
దూరాన నిలిచేరు - నా ప్రభూ
నీ వాక్య ధ్యానమే - నా త్రోవకు వెలుగై
నను నిల్పెను నీ సన్నిధిలో - నీ సంఘములో ||స్తుతి||

## 6. నా ప్రియుడా

పల్లవి|| నా ప్రియుడా - యేసయ్యా
నీ కృప లేనిదే నే బ్రతుకలేను
క్షణమైనా - నే బ్రతుకలేను ||నా ప్రియుడా||

చ|| నీ చేతితోనే నను లేపినావు
నీ చేతిలోనే నను చెక్కుకొంటివి
నీ చేతి నీడలో నను దాచుకొంటివి ||నా ప్రియుడా||

చ|| నీ వాకులన్ని - వాగ్దనములై
నీ వాక్కు పంపి స్వస్థత నిచ్చితివి
నీ వాగ్ధనములు - మార్పు లేనివి ||నా ప్రియుడా||

చ|| ముందెన్నడూ - నేను వెళ్ళనీ
నూతనమైన మార్గాములన్నిటిలో
నా తోడూ నీవై - నన్ను నడిపినావు ||నా ప్రియుడా||

చ|| సర్వోన్నతుడా - సర్వ కృపానిధి
సర్వసంపదలు - నేలోనే యున్నవి
నీవు నా పక్షమై నిలిచి యున్నావు ||నా ప్రియుడా||

# ౭. శాశ్వతమైనది నీవు నాయెడ

పల్లవి|| శాశ్వతమైనది నీవు నా యెడ చూపిన కృప
అనుక్షణం నను కనుపాపవలె కాచిన కృప

చ|| నీకు బహుదూరమైన నన్ను చేరదీసిన నా తండ్రివి
నిత్య సుఖశాంతియే నాకు నీదు కౌగిలిలో ||శాశ్వత||

చ|| తల్లి తన బిడ్డలను మరచినా నేను మరువలేనంటివే
నీదు ముఖ కాంతియే నన్ను ఆదరించేనులే ||శాశ్వత||

చ|| పర్వతములు తొలగినను మెట్టలు తత్తరిల్లిన
నా కృప నిను వీడదని అభయమిచ్చితివే ||శాశ్వత||

చ|| వేదకుడి మీకు దొరికేదను తట్టుడి మీకు తెరిచేదను
అడుగుడి ప్రతివానికి ఆత్మను ఇచ్చెదనంటివే ||శాశ్వత||

# 8. నేను వెళ్ళే మార్గము

**పల్లవి||  నేను వెళ్ళే మార్గము నా యేసుకే తెలియును**
**శోధింప బడిన మీదట నేను సువర్ణమై మారేదను**
**హల్లెలుయా - హల్లెలుయా - హల్లెలూయా ఆమెన్**

**చ||  కడలేని కడలి తీరము - ఎడమాయే కడకు నా బ్రతుకునా**
**గురిలేని తరుణాన వేరువగా - నాదరినే నిలిచేవా నా ప్రభూ**
**||నేను||**

**చ||  జలములలో బడి నీ వెళ్ళినా -అవి నా మీద పారవు**
**అగ్నిలో నేను నడచినా - జ్వాలలు నను కాల్చజాలవు**
**||నేను||**

**చ||  విశ్వాశ నావ సాగుచూ - పయనించు సమయాన నా ప్రభూ**
**సాతాను సుడిగాలి రేపగా - నా ఎదుటే నిలిచేవా నా ప్రభూ**
**||నేను||**

# ౨. యేసయ్యా నా ప్రియా

పల్లవి|| యేసయ్యా నా ప్రియా
ఎపుడో నీ రాకడ సమయం

చ|| దురవస్థలలో ఒంటరినై
దుమికి ధూళిగ మారినను
దూరాన నీముఖ దర్శనము
ధృవతారగా నాలో వెలిగెనే ||యేసయ్యా||

చ|| మరపురాని నిందలలో
మనసున మండే మంటలలో
మమతను చూపిన నీ శిలువను
మరచిపోదునా నీ రాకను ||యేసయ్యా||

చ|| ప్రియుడా నిన్ను చూడాలని
ప్రియ నీవలె నే మారాలని
ప్రియతమా నాకాంక్ష తీరాలని
ప్రియమార నామది కోరెనే ||యేసయ్యా||

# 10. మహోన్నతుడా

పల్లవి|| మహోన్నతుడా నీ కృప లో నేను జీవించుట
నా జీవిత ధన్యతై యున్నది

చ|| మోడుబారిన జీవితాలను
చిగురింప చేయగలవు నీవు
మారా అనుభవం మధురముగా
మార్చగలవు నీవు ||మహో||

చ|| ఆకు వాడక ఆత్మ ఫలములు
ఆనందముగా ఫలియించనా
జీవవజలముల ఊటయైనా
నీ యొరను నను నాటితివా ||మహో||

చ|| వాడబారని స్వాస్థ్యము నాకై
పరమందు దాచి యుంచితివా
వాగ్ధాన ఫలము అనుభవించ
నీ కృపలో నన్ను పిలచితివా ||మహో||

# 11. నా ప్రాణ ప్రియుడవు

పల్లవి|| నాప్రాణ ప్రియుడవు నీవే
నా ప్రాణ నాధుడ నీవే
ఎవ్వరు లేరు నాకిలలో - నీవే నాకు సర్వము
నా దేవా నా ప్రభువా - యేసు

చ|| గాఢాంధ కారములో - నీవే నాకు దీపము
భీకర తుఫానులో - నీవే నాకు దుర్గము ||నాప్రాణ||

చ|| చీకు చింతలలో - కృంగి నేనుండగా
నా చెంతకు చేరి - నా చింతలు బాపితివే ||నాప్రాణ||

చ|| నీ ప్రేమ బంధము- నన్ను వెంటాడెను
నీ రెక్కల నీడకు - నన్ను నడిపించెను ||నాప్రాణ||

# 12. ప్రాణేశ్వర

పల్లవి|| ప్రాణేశ్వర - ప్రభు దైవకుమార
ప్రణుతింతును నిన్నే ఆశతీర

చ|| నా ఆత్మతో పాటలు పాడ - నీ కృపలే నాకు హేతువులాయే
నిత్య నిబంధన నీతో చేసి - నీ పాద సన్నిధి చేరియున్నానే
||ప్రాణే||

చ|| మూలరాయి నీవై యుండగా - అపోస్తలుల పునాది మీద
నిత్య నివాసముగా కట్టబడుటకై - ఆత్మాభిషేకము అనుగ్రహించితివే
||ప్రాణే ||

చ|| పిడుగులు విసిరే మెరుపులవంటి - శత్రువులు నాకు ఎదురై నిల్చిన
నాకు విరోధముగా రూపించిన - ఏ ఆయుధము వర్ధిల్లలేదే
||ప్రాణే ||

చ|| నా ఊటలన్నియు నీ యందేనని - వాద్యము వాయించి పాడెదను
జీవిత కాలమంతా నిన్నే స్తుతించి - సాగెద నూతన యెరూషలేము
||ప్రాణే ||

చ|| కమనీయమైన నీ దర్శనము - కలనైనను మెలకువనైన
కనబడినా నా ఆశలు తీరవే - కనిపెట్టుచుంటిని కడబూర ధ్వనికై
||ప్రాణే ||

## 13. నీటివాగుల కొరకు

పల్లవి|| నీటి వాగుల కొరకు దుప్పి ఆశించునట్లు
నీ కొరకు నా ప్రాణము దప్పిగొనుచున్నది
నా ప్రాణమా నా సమస్తమా - ప్రభుని స్తుతియించుమా
నా యేసు చేసిన మేళ్లను నీవు మరువకుమా

చ|| పనికిరాని నన్ను నీవు పైకి లేపితివి
క్రీస్తనే బండపైన నన్ను నిలిపితివి
నా అడుగులు స్థిరపరచి బలము నిచ్చితివి
నీదు అడుగు జాడలనే వెంబడింతు ప్రభు
నే వెంబడింతు ప్రభు ||నా ప్రాణ||

చ|| అంధకారపు లోయలలో నేను నడచితిని
ఏ అపాయము రాకుండా నన్ను కాచితివి
కన్నతండ్రివి నీవని నిన్ను కొలిచెదను
ఇలలో నిన్ను కొలిచెదను ||నా ప్రాణ||

చ|| నీదు ఆత్మతో నిండుగా నన్ను నింపు ప్రభు
ఆత్మ ఫలములు దండిగా నీకై ఫలియింతును
నీవు చేసిన మేళ్లను నేనెట్లు మరతు ప్రభు
నీ కొరకు నే సాక్షిగ ఇలలో జీవింతును
నే ఇలలో జీవింతును ||నా ప్రాణ||

# 14. యేసురాజు రాజుల రాజై

పల్లవి|| యేసురాజు రాజుల రాజై
త్వరగా వచ్చుచుండె త్వరగా వచ్చుచుండె
హోసన్నా జయమే హోసన్నా జయం మనకే

చ|| యోర్దాను ఎదురైనా - ఎర్ర సంద్రము పొంగిపొర్లినా
భయము లేదు జయము మనకే
విజయ గీతము పాడెదము ||హోసన్నా||

చ|| శరీర రోగమైనా - అది ఆత్మీయ వ్యాధియైనా
యేసు గాయముల్ స్వస్థపరచును
రక్తమే రక్షణ నిచ్చున్ ||హోసన్నా||

చ|| హల్లెలూయ స్తుతి మహిమ - ఎల్లప్పుడూ
హల్లెలూయ స్తుతి మహిమ
యేసు రాజు మనకు ప్రభువై - త్వరగా వచ్చుచుండె
||హోసన్నా||

## 15. శాశ్వత కృపను

పల్లవి|| శాశ్వత కృపను నేను తలంచగా
కానుకనైతిని నీ సన్నిధిలో

చ|| నా హృదయమెంతో - జీవముగల దేవుని
దర్శింప ఆనందముతో కేకలేయుచున్నది
నా దేహమెంతో నీకై ఆశించే ||శాశ్వత||

చ|| దూతలు చేయని - నీదివ్య సేవను
ధూళినైన నేను చేయ కృప నిచ్చితివే
ధూపార్తిని చేపట్టి చేసేద ||శాశ్వత||

చ|| భక్తిహీనులతో నివసించుట కంటెను
నీ మందిరావరణములో ఒక్క దినము గడుపుట
వేయి దినాల కంటే శ్రేష్టమైనది ||శాశ్వత||

చ|| సియోను శిఖరాన - సిలువ సితారతో
సింహాసనం ఎదుట క్రొత్తపాట పాట పాడెద
సియోను రారాజువు నీవెగా ||శాశ్వత||

చ|| నూతనమైన ఈ - జీవమార్గమందున
నూతన జీవము - ఆత్మాభిషేకమే
నూతన సృష్టిగ నను మార్చెను ||శాశ్వత||

## 16. ఓ ప్రభువా

పల్లవి|| ఓ ప్రభువా - ఓ ప్రభువా
నీవే నా మంచి కాపరివి
నీవే నా మంచి కాపరివి

చ|| దారితప్పిన నన్నును నీవు
వెదకి వచ్చి రక్షించితివి
నిత్య జీవమునిచ్చిన దేవా
నీవే నా మంచి కాపరివి ||ఓ ప్రభువా||

చ|| నీవు ప్రేమించిన గొర్రె లన్నిటిని
ఎల్లప్పుడూ చేయి విడువక
అంతమువరకు కాపాడు దేవా
నీవే నా మంచి కాపరివి ||ఓ ప్రభువా||

చ|| ప్రధాన  కాపరిగా నీవు నాకై
ప్రత్యక్షమగు ఆ గడియలో
నన్ను నీవు మరువని దేవా
నీవే నా మంచి కాపరివి ||ఓ ప్రభువా||

## 17. నా జీవం

పల్లవి|| నా జీవం నీకృపలో దాచితివే - నా జీవిత కాలమంతా
ప్రభువా నీవే నా ఆశ్రయం నా ఆశ్రయం

చ|| పాపపు ఊబిలో పడి కృంగిన నాకు నిత్య జీవమిచ్చితివే
పావురమువలే నీ సన్నిధిలో జీవింప పిలచితివే ||నాజీవం||

చ|| ఐగుప్తు విడచినా ఎర్రసముద్రము అడ్డురానే వచ్చెనే
నీ బాహుబలమే నన్ను దాటించి శత్రువునే కూల్చేనే ||నాజీవం||

చ|| కానాను యాత్రలో యోర్దాను అలలచే కలత చెందితినే
కాపరివైన నీవు దహించు అగ్నిగా నా ముందు నడిచితివే
||నాజీవం||

చ|| వాగ్ధాన భూమిలో మృత సముద్రపు భయము నన్ను వెంటాడేనే
వాక్యమైయున్న నీ సహవాసము ధైర్యము పుట్టించెనే
||నాజీవం||

చ|| స్తుతుల మధ్యలో నివసించువాడా స్తుతికి పాత్రుడా
స్తుతి యాగాముగా నీ సేవలో ప్రాణార్పణ చేతునే ||నాజీవం||

# 18. సర్వోన్నతుడా

పల్లవి|| సర్వోన్నతుడా - నీవే నాకు ఆశ్రయ దుర్గము
ఎవ్వరు లేరు నాకు ఇలలో
ఆదరణ నీవెగా - ఆనందం నీవెగా

చ|| నీ దినములన్నిట ఎవ్వరు నీ ఎదుట
నిలువలేరని యెహోషువాతో
వాగ్ధానము చేసినావు
వాగ్ధాన భూమిలో చేర్చినావు ||సర్వో||

చ|| నిందలపాలై నిత్య నిబంధన
నీతో చేసిన దానియేలుకు
సింహాసనమిచ్చినావు
సింహాల నోళ్లను మూసినావు ||సర్వో||

చ|| నీతి కిరీటం దర్శనముగా
దర్శించిన పరిశుద్ధ పౌలుకు
విశ్వాసము కాచినావు
జయజీవితము నిచ్చినావు ||సర్వో||

# 19. వందనము

పల్లవి|| వందనము నీకే నా వందనము
వర్ణనకందని నీకే నా వందనము

చ|| నీ ప్రేమ నేనేల మరతు - నీ ప్రేమ వర్ణింతునా
దాని లోతు ఎత్తునే గ్రహించి - నీ ప్రాణ త్యాగమునే తలంచి
||వంద||

చ|| సర్వ కృపా నిధి నీవే- సర్వాధిపతియును నీవే
సంఘానికే శిరస్సు నీవే - నా సంగీత సాహిత్యము నీవే
||వంద||

చ|| పరిశుద్ధమైన నీ నామం పరిమళ తైలమువలె
పరమునుండి పోయబడి - పరవశించి నేను పాడెదను
||వంద||

చ|| మృతి వచ్చెనే ఒకని నుండి - కృప వచ్చెనే నీలో నుండి
కృషి లేక నీ కృప రక్షించెను - కృతజ్ఞతార్పణలర్పింతును
||వంద||

చ|| త్రండ్రియైన దేవునికే - కుమారుడైన దేవునికే
పరిశుద్ధాత్మ దేవునికే - వందన వందన వందనము ||వంద||

## ౨౦. ప్రభువా నీలో

పల్లవి|| ప్రభువా నీలో జీవించుట - కృపా బాహుళ్యమే
నాయెడ కృపా బాహుళ్యమే

చ|| సంగీతములాయే - పెను తూఫానులన్నియు
సమసిపోవునే నీ నామస్మరణలో
సంతసమొందె - నా మది యెంతో ||ప్రభు||

చ|| పాపనియమమును - బహు దూరముగా చేసి
పావన ఆత్మతో పరిపూర్ణమైన
పాదపద్మము హత్తు కొనెదను ||ప్రభు||

చ|| నీలో దాగినది - కృప సర్వోన్నతముగా
నీలో నిలిచి - కృప లనుభవించి
నీతోనే యుగయుగములు నిల్చెద ||ప్రభు||

చ|| నూతన వధువునై - శుద్ధ వస్త్రములు ధరించి
నూతమైన శుభాకాంక్షలతో
నూతన షాలేమై - సిద్ధమౌదు నీకై ||ప్రభు||

## ౨1. మాధుర్యమే

పల్లవి|| మాధుర్యమే నా ప్రభుతో జీవితం
మహిమానందమే - మహా ఆశ్చర్యమే ||మాధు||

చ|| సర్వ శరీరులు గడ్డిని పోలిన వారైయున్నారు
వారి అందమంతయు పువ్వు వలె
వాడిపోవును - వాడిపోవును ||మాధు||

చ|| నెమ్మది లేకుండా విస్తారమైన ధనముండుట కంటే
దేవుని యందలి భయభక్తులతో
ఉండుటే మేలు - ఉండుటే మేలు ||మాధు||

చ|| నా విమోచన క్రయ ధనమును చెల్లించెను ప్రభువే
నా రోగమంతయు సిలువలో
పరిహరించెను - పరిహరించెను ||మాధు||

చ|| వాడవారని కిరీటమునకై నన్ను పిలిచెను
తెజోవాసులైన పరిశుద్ధులతో
ఎపుడు చేరెదనో - ఎపుడు చేరెదనో ||మాధు||

# ౨౨. ఏమని వర్ణింతు

పల్లవి|| ఏమని వర్ణింతు - నీ కృపను
ఏరులై పారెను - నా గుండెలోన

చ|| సర్వోన్నతుడా నీ సన్నిధిలో - బలము పొందిన
వారెవ్వరైనా - అలసిపోలేదె న్నడును ... ||ఏమని||

చ|| పక్షిరాజు వలెను - నా గూడు రేపి నీ రెక్కలపై
మోసినది - నీ కృప నాపై చూపుటకా ... ||ఏమని||

చ|| మరణము నశింప చేయుటకేనా కృపా సత్య
సంపూర్ణుడావై - మా మధ్యన నివసించితివా ... ||ఏమని||

# ౨౩. నా ప్రాణ ప్రియుడా

పల్లవి|| నా ప్రాణ ప్రియుడా - నా యేసు ప్రభువా
నా జీవితం అంకితం - నీకే నా జీవితం అంకితం

చ|| నీ సత్యము సమాజములో
నీ నీతిని నా హృదయములో
దాచియుంచలేను ప్రభు
స్తుతియాగాముగా నూతన గీతము నే పాడెద ||నా ప్రాణ||

చ|| జ్ఞానులకు నీ సందేశం
మతకర్తలకు నీ ఉపదేశం
అర్ధము కాకపోయెనె
పతిత లెందరో నీ జీవజలములు త్రాగితిరే - త్రాగితిరే ||నాప్రాణ||

చ|| నాయెడ నీకున్న తలంపులు
బహువిస్తారములై యున్నవి
వాటిని వివరించి చెప్పలేనే
అవి అన్నియును లెక్కకు మించినవై యున్నవి - వై యున్నవి
||నా ప్రాణ||

# 24. నిత్యుడా నీ సన్నిధి

పల్లవి|| నిత్యుడా - నీ సన్నిధి నిండుగా నా తోడు
నిత్యముంచి నన్ను నడిపించుము - నడిపించుము

చ|| నీ కుడి హస్తం - హత్తుకొని యున్నది
నీ ఎడమ చేయి నా తలక్రింద యున్నది
నీ కౌగిలిలోనే నిత్యం నిల్పుమా ||నిత్యుడా||

చ|| నీ సన్నిధిలో నా హృదయమును
నీళ్ళ వలెను కుమ్మరించునట్లు
నీ పాదపీఠముగా నన్ను మార్చుమా ||నిత్యుడా||

చ|| నీ సముఖములో కాలుచున్న రాళ్లవలె
నీ మనస్సు నందు నన్ను తలంచితివా
నీ చిత్తమే నాలో నేరవేర్చుమా ||నిత్యుడా||

## ౨౫. తేజోవాసుల

పల్లవి|| తేజోవాసుల స్వాస్థ్యమందు - నను చేర్చుటే
నీ నిత్య సంకల్పమా నను చేర్చుటే నీ నిత్య సంకల్పమా

చ|| అగ్నిలో పుటము వేయబడగా - నాదు విశ్వాసము
శుద్ధ సువర్ణమగునా - నీదు రూపు రూపించబడునా ||తేజో||

చ|| రాబోవు యుగములన్నిటిలో - కృపా మహదైశ్వర్యం
కనుపరచే నిమిత్తమేనా - నన్ను నీవు ఏర్పరచితివా ||తేజో||

చ|| శాపము రోగములు లేని - శాశ్వత రాజ్యము
శాపవిముక్తి పొందిన - శాంతమూర్తుల స్వాస్థ్యమదేనా ||తేజో||

చ|| నటనలు నరహత్యలు లేని - నూతన యెరూషలేం
అర్హతలేని నన్నును - చేర్చుటయే నీ చిత్తమా ||తేజో||

## 26. ఆశ్చర్య కరుడా

పల్లవి|| ఆశ్చర్య కరుడా - నా ఆలోచన కర్తవు
నిత్యుడగు తండ్రివి - నా షాలేము రాజువు

చ|| సింహపు పిల్లలైనా - కొదువ గలిగి ఆకలిగొనినా
నీ పిల్లలు ఆకలితో - అలమటింతురా నీ వున్నంతవరకు ||ఆశ్చర్య||

చ|| విత్తని పక్షులను - నిత్యము పోషించుచున్నావు
నీ పిల్లలు వాటికంటే - శ్రేష్టులే కదా నీ వున్నంతవరకు ||ఆశ్చర్య||

చ|| చీకటి తొలగె - నీతి సూర్యుడు నాలో ఉదయించె
నీ సాక్షిగా - వేలుగుమయమై తెజరిల్లెదను నీ వున్నంతవరకు
||ఆశ్చర్య||

# ౨౭. యేసు అను నామమే

పల్లవి|| యేసు అను నామమే - నా మధుర గానమే
నా హృదయ ధ్యానమే ||యేసు||

చ|| నా అడుగులు జార సిద్ధమాయెను
అంతలోన నా ప్రియుడు
నన్ను కౌగిలించెను ||యేసు||

చ|| అగాధ జలములలోన - అలమటించు వేళ
జాలి వీడి విడువక
నన్ను ఆదరించెను ||యేసు||

చ|| అడవి చెట్లలోన - జల్దరు వృక్షంబు వలె
పురుషులలో నా ప్రియుడు
అధిక కాంక్షణీయుడు ||యేసు||

# ౨8. హల్లెలుయా యేసయ్యా

పల్లవి|| హల్లెలుయా - యేసయ్యా
హల్లెలుయా - యేసయ్యా
మహిమా ఘనతా నీకే యుగయుగములవరకు ||హల్లె||

చ|| యెహోషువా ప్రార్ధించగా - సూర్య చంద్రులను నిలిపావు
దానియేలు ప్రార్ధించగా - సింహపు నోళ్లను మూసావు
మహిమా ఘనతా నీకే యుగయుగములవరకు ||హల్లె||

చ|| మోషే ప్రార్ధించగా - మన్నాను కురిపించితివి
ఏలియా ప్రార్ధించగా - వర్షమును కురిపించితివి
మహిమా ఘనతా నీకే యుగయుగములవరకు ||హల్లె||

చ|| పౌలు సీలలు స్తుతించగా - చెరసాల పునాదులు కదిలించావు
ఇశ్రాయేలు స్తుతించగా - యెరికో గోడలు కూల్చావు
మహిమా ఘనతా నీకే యుగయుగములవరకు ||హల్లె||

# ౨౯. దేవా నా దేవుడవు

పల్లవి|| దేవా నా దేవుడవు నీవే
వేకువనే నిన్ను వేదకుదును
నీ బలమును - ప్రభావమును చూడ
నేనెంతో ఆశతో ఉన్నాను ||దేవా||

చ|| నీరు లేని దేశమందు - దప్పిగొన్నది నా ప్రాణం
నీ మీద ఆశచేత - సొమ్మసిల్లెను నా శరీరం ||దేవా||

చ|| ఉత్సహించు పెదవులతో - నా నోరు చేసెను గానం
నీ రెక్కల చాటునా - శరణన్నది నా ప్రాణం ||దేవా||

## 30. ఆనందమే ప్రభు యేసుని

పల్లవి|| ఆనందమే - ప్రభు యేసుని స్తుతించుట
ఆత్మానంద - గీతముల్ పాడేద ||ఆనందమే||

చ|| సిలువలో నాకై - రక్తము కార్చెను
సింహాసనమునకై - నన్ను పిలిచెను
సింహపు కోరలనుండి - నను విడిపించెను ||ఆనందమే||

చ|| విశ్వాసమును - కాపాడుకొనుచు
విజయుడైన యేసుని - ముఖమును చూచుచు
విలువైన కిరీటము - పొందెద నిశ్చయము ||ఆనందమే||

చ|| నా మానస వీణను మ్రోగించగా
నా మనోనేత్రములందు - కనిపించె ప్రభు రూపమే
నా మదిలోన మెదిలేను - ప్రభు సప్తస్వరాలు ||ఆనందమే||

## 31. ప్రేమమయా

పల్లవి|| ప్రేమమయా - యేసు ప్రభువా
నిన్నే స్తుతింతును - ప్రభువా
అనుదినమూ - అనుక్షణము
నిన్నే స్తుతిం తును - ప్రభువా ||ప్రేమ||

చ|| ఏ యోగ్యత లేని నన్ను
నీవు ప్రేమతో పిలిచావు ప్రభువా
నన్నెంతగానో ప్రేమించినావు
నీ ప్రాణ మిచ్చావు నాకై ||ప్రేమ||

చ|| ఎదవాకిటను - నీవు నిలిచి
నా హృదయాన్ని తట్టావు ప్రభువా
హృదయాంగనములోకి అరుదెంచినావు
నాకెంతో ఆనందమే ||ప్రేమ||

చ|| శోధనలు నను చుట్టుకొనినా
ఆవేదనలు నను అలముకొనినా
శోధన రోదన ఆవేదనలో
నిన్నే స్తుతింతును ప్రభువా ||ప్రేమ||

# 32. ఆనందం యేసుతో

పల్లవి|| ఆనందం యేసుతో ఆనందం
జయ గంభీర ధ్వనితో పాడెదను
జయ రాజాధి రాజుతో సాగెదను

చ|| నా ప్రాణమునకు సేదదీర్చి
తన నామము బట్టి నీతి మార్గమున నన్ను నడిపించెను
ఏ అపాయమునకు నేను భయపడకుందును ||ఆనందం||

చ|| నా ప్రభుని కృప చూచిన
నాటినుండి నన్ను నేనే మరచిపోతినే
నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక చూచెదనా ||ఆనందం||

చ|| సిలువను యేసు సహించెను
తన యెదుట ఉంచబడిన జ్యేష్ఠుల సంఘముకై
అవమానము నొందె - నాకై మరణము గెలిచె ||ఆనందం||

# 33. నా వేదనలో

పల్లవి|| నా వేదనలో - వెదకితిని
శ్రీ యేసుని - పాదాలను
నా మనస్సులో - కోరితిని
నీ రూపమునే - దీనుడనై ||నావేదన||

చ|| వేకు జాములో - విలపించితిని
నా పాపములో - వ్యసనములో
ఓదార్చుము - విసుగొందక
నీ కృప లో - నా ప్రభువా ||నావేదన||

చ|| నీ హస్తములో - నిదురింప జేయుమా
నీ ప్రేమలో - లాలించుమా
ఓదార్చుము - విసుగొందక
నీ కృప లో - నా ప్రభువా ||నావేదన||

# 34. మహిమ స్వరూపుడా

పల్లవి|| మహిమ స్వరూపుడా - మృత్యుంజయుడా
మరణపు ముల్లును విరిచినవాడా
నీకే స్తోత్రములు - నా యేసయ్యా - నీకే స్తోత్రములు

చ|| నీ రక్తమును - నా రక్షణకై
బలియాగముగా - అర్పించినావు
నీ గాయముల ద్వారా - స్వస్థత నొంది
ఆనందించెద నీలో నేను ||మహి||

చ|| విరిగిన మనస్సు - నలిగిన హృదయం
నీ కిష్టమైన - బలియాగములా
నీ చేతితోనే - విరిచిన రొట్టెనై
ఆహారమౌదును - అనేకులకు ||మహి||

చ|| పరిశుద్ధాత్మ ఫలములు పొంది
పరిపూర్ణమైన - జ్యేష్ఠుల సంఘమై
సీయోను రాజా - నీ ముఖము చూడ
ఆశతో నేను - వేచియున్నాను ||మహి||

## 35. కృపానిధి

పల్లవి|| కృపానిధి నీవే ప్రభు దయానిధి నీవే ప్రభు
నీ కృపలో నన్ను నిలుపుము
నీ కృపతోనే  నను నింపుము

చ|| నీ కృప ఎంతో మహోన్నతము
ఆకాశము కంటే ఎత్తైయినది
నీ సత్యం అత్యున్నతము
మేఘములంత ఎత్తున్నది ||కృపా||

చ|| నీ కృప జీవముకంటే ఉత్తమము
నీ కృప లేనిదే బ్రతుక లేను
నీ కృపా బాహుళ్యమే నను
నీలో నివసింప చేసినది ||కృపా||

చ|| నీ కృపలను నిత్యము తలచి
నీ సత్యములో జీవింతును
నీ కృపాతి శయములనే
నిత్యము నేను కీర్తింతును ||కృపా||

చ|| ఈ లోకము అశాశ్వతము
నీదు కృపయే నిరంతరము
లోకమంతా దూషించినా
నీ కృప నాకుంటే అదిచాలు ||కృపా||

## 36. పోరాటం

పల్లవి|| పోరాటం - ఆత్మీయ పోరాటం
చివరి శ్వాస వరకు ఈ పోరాటం ఆగదు
సాగిపోవుచున్నాను - సిలువను మోసికొని నాగమ్య స్థానానికి

చ|| నా యేసుతో కలిసి పోరాడుచున్నాను
అపజయమే ఎరుగని జయశీలుడాయన
నా యేసు కొరకే సమర్పించుకున్నాను
ఆగిపోను నేను - సాగిపోవుచున్నాను ||పోరా||

చ|| నా యేసు వెళ్ళిన మార్గము లేనని
అవమానములైనా - ఆవేదనలైనా
నా యేసు కృప నుండి దూరపరచలేవని
ఆగిపోను నేను - సాగిపోవుచున్నాను ||పోరా||

చ|| ఆదియు అంతము లేనివాడు నా యేసు
ఆసీనుడయ్యాడు సింహాసనమునందు
ఆ సింహాసనం నా గమ్య స్థానం
ఆగిపోను నేను - సాగిపోవుచున్నాను ||పోరా||

## 37. కృపయే నేటి వరకు

పల్లవి|| కృపయే నేటి వరకు కాచెను
నా కృప నిన్ను విడువ దనినా ||కృప||

చ|| మనోనేత్రములు వెలిగించినందున - యేసు పిలిచిన పిలుపును
క్రీస్తు మహిమైశ్వర్య మెట్టిదో - పరిశుద్ధులలో చూపితివే
||కృప||

చ|| జలములలో బడి వెళ్ళునపుడు - అలలవలె అవి పొంగి రాగా
అలల వలె నీ కృపతోడై - చేర్చెను నన్ను ఈ దరికి ||కృప||

చ|| భీకర రూపము దాల్చిన లోకము - మ్రింగుటకు నన్ను సమీపించగా
ఆశ్చర్యకరములు ఆదుకొని - అందని కృపలో దాచెనుగా
||కృప||

చ|| సేవార్ధమైన వీణెలతో నేను - వీణెలు వాయించు వైణికులున్నా
సీయోను కొరకే జీవించుచూ - సీయోను రాజుతో హర్షించెదను
||కృప||

చ|| నీదు వాక్యము - నా పాదములకు - నిత్యమైన వెలుగై యుండున్
నా కాలుజారె ననుకొనగా - నిలిపెను నన్ను నీ కృపయే
||కృప||

# 38. నా ప్రియుడు యేసు

పల్లవి|| నా ప్రియుడు యేసు నా ప్రియుడు
నా ప్రియునికి నే స్వంతమెగా
నా ప్రియుడు నావాడు

చ|| మరణపు ముల్లును నాలోవిరచి
మారాను మధురముగా చేసి
మనస్సును మందిరముగ మార్చె ||నా ప్రియుడు||

చ|| కృపనే ధ్వజముగా నాపై నెత్తి
కృంగిన మదిని నింగి కెత్తి
కృపలో పరవశ మొందించే ||నా ప్రియుడు||

చ|| సంఘముగా నను చేర్చుకొని
సంపూర్ణ నియమములన్నియును
సంగీతముగా వినిపించె ||నా ప్రియుడు||

చ|| జీవితమే జలరేఖలుగా
చెదరిన సమయములన్నిటిలో
పిలుపును స్థిరపరచే కృపలో ||నా ప్రియుడు||

చ|| సంబరమే యేసు కౌగిలిలో
సర్వాంగ సుందరుడై వచ్చువేళ
సమీపమాయె ఆ శుభవేళ ||నా ప్రియుడు||

# 39. నా స్తుతి పాత్రుడా

పల్లవి|| నా స్తుతి పాత్రుడా - నా యేసయ్యా
నా ఆరాధనకు నీవే యోగ్యుడవయ్యా!
||నా స్తుతి||

చ|| నీ వాక్యమే - నా పరవశము
నీ వాక్యమే - నా ఆత్మకు ఆహారము
నీ వాక్యమే నా పాదములకు దీపము ||నా స్తుతి||

చ|| నీ కృపయే నా ఆశ్రయము
నీ కృపయే నా ఆత్మకు అభిషేకము
నీ కృపయే నా జీవన ఆధారము ||నా స్తుతి||

చ|| నీ సౌందర్యము యెరూషలేము
నీ పరిపూర్ణత సీయోను శిఖరము
నీ పరిపూర్ణత నా జీవత గమ్యము ||నా స్తుతి||

# 40. స్తుతి సింహాసనాసీనుడవు

పల్లవి|| స్తుతి సింహాసనాసీనుడవు
అత్యున్నతమైన తేజోనివాసివి
దయారసా యేసురాజా
నీదురూపను వర్ణించ లేనయ్యా

చ|| నీవు లేని క్షణము నాకు శూన్యమే దేవా
నీవున్నావనేగా నేను ఈ ఆత్మీయ యాత్రలో
నీ తోడు నే కోరితి ||స్తుతి||

చ|| పందిరి లేని తీగనై నే పలుదిక్కులు ప్రాకితి
నీ సిలువపైనే నేను ఫలభరితమైతినీ
నీ సిలువ నే కోరితి ||స్తుతి||

## 41. అనాదిలో

పల్లవి|| అనాదిలో నియమించబడిన గొర్రెపిల్ల
ఆదిలో వధియించబడిన గొర్రెపిల్ల
ఇస్సాకుకు ప్రతిగా బలియైన ఆ గొర్రెపిల్ల
గోల్గతాలో యేసు రూపమై వధియించబడిన గొర్రెపిల్ల

చ|| వధకు తేబడిన గొర్రెపిల్ల వోలె
మౌని యాయెను బలియగమాయెను
తన రుధిరముతో నన్ను కొనెను
అదియే అనాది సంకల్పమాయెను ||అనాది||

చ|| తండ్రి చిత్తమును నెరవేర్చుట కొరకై
శరీరధారి యాయెను సజీవయాగమాయెను
మరణమును గెలిచి లేచెను
అదియే అనాది సంకల్పమాయెను ||అనాది||

# 42. స్తుతికి పాత్రుడా

పల్లవి|| స్తుతికి పాత్రుడా - స్తోత్రార్హుడా
శుభప్రదమైన నిరీక్షణతో
జయ గీతమే పాడెద - ఆ - ఆ - ఆ

చ|| నా కృప నిన్ను విడువదంటివే
నా కృప నీకు చాలునంటివే నాకేమి కొదువ ||స్తుతికి||

చ|| ప్రభువా నీ వలన పొందిన ఈ
పరిచర్యనంతయు తుదివరకు కృపలో ముగించెద ||స్తుతికి||

చ|| ఇహపరమందున నీవే నాకని
ఇక ఏదియు నాకు అక్కరలేదని స్వాస్థ్యమే నీవని ||స్తుతికి||

## 43. ప్రభువా నీ సముఖం

ప|| ప్రభువా - నీ సముఖమునందు
సంతోషము - కలదు
హల్లేలూయా సదా - పాడెదన్

చ|| పాపపు ఊబిలో - నేనుండగ
ప్రేమతో - నన్నాకర్షించితివే
కల్వారి రక్తముతో - శుద్ధిచేసి
రక్షించి పరిశుద్ధులతో - నిల్పి ||ప్రభువా||

చ|| సముద్ర - తరంగములవలె
శోధనలెన్నో - ఎదురైనను
ఆదరణ కర్తచే - ఆదరించి
నీ నిత్య కృపలో - భద్రపరచి ||ప్రభువా||

చ|| సౌందర్య సీయోన్ని - తలంచగా
ఉప్పొంగుచున్న హృదయంబుతో
ఆనందమానంద - మానందమాని
ప్రియునితో నేను పాడెదను ||ప్రభువా||

## 44. నేడో రేపో

ప|| నేడో రేపో నా ప్రియుడేసు
మేఘూలమీద కేతెంచును
మహిమాన్వితుడై ప్రభు యేసు
మహితలమున కేతెంచును

చ|| చీకటి కమ్మును సూర్యుని
చంద్రుడు తన కాంతి నియ్యడు
నక్షత్రములు రాలిపోవును
ఆకాశ శక్తులు కదలి పోవును ||నేడో||

చ|| కడబూర స్వరము ధ్వనియించగా
ప్రియుని స్వరము వినిపించగా
వడివడిగా ప్రభు చెంతకు చేరెద
ప్రియమార ప్రభు యేసునూ గాంచెద ||నేడో||

చ|| నా ప్రియుడేసుని సన్నిధిలో
వేదన రోదన లుండవు
హాల్లెలూయా స్తుతి గీతాలతో
నిత్యము ఆనంద మానందమే ||నేడో||

# 45. నిత్యుడగు నా తండ్రి

ప|| నిత్యుడగు నా తండ్రి నీకే స్తోత్రము
తరతరముల నుండి వున్నవాడవు
ఆది అంతము లేని ఆత్మరూపుడా
ఆత్మతో సత్యముతో ఆరాధింతును
నిత్యుడగు నా తండ్రి

చ|| భూమి ఆకాశములు గతియించినా
మారనే మారని నా యేసయ్యా
నిన్న నేడు ఏకరీతిగా ఉన్నవాడా ||నిత్యు||

చ|| సిలువలో నీవు కార్చిన రుధిర ధారలు
నా పాపములకు పరిహారముగా మారెనులే
కొనియాడి పాడి నేను నాట్యం చేసెద ||నిత్యు||

చ|| నూతన యెరూషలేము కై సిద్ధపడెదను
నూతన సృష్టిగ నేను మారెదను
నా తండ్రి యేసయ్యా ఆత్మదేవ స్తోత్రము ||నిత్యు||

# 46. నీ కృప బాహుళ్యమే

ప|| నీ కృప బాహుళ్యమే
నా జీవిత ఆధారమే
నీ కృపా - నీ కృపా
నీ కృపా - నే కృపా

చ|| శృతులు లేని వీణనై మతి తప్పిన వేళ
నీ కృప వీడక నన్ను వెంబడించెను
||నీ కృప||

చ|| శ్రమలలో పుటము వేయబడిన వేళ
నీ కృప నాలో నిత్య జీవమాయెనా
||నీ కృప||

# 47. నా యేసు రాజా

ప|| నా యేసు రాజా - నా ఆరాధ్య దైవమా
ఆరాధ్య దైవమా - నా స్తోత్ర గీతమా
నా స్తోత్ర గీతమా - ఆరాధ్య దైవమా
నా యేసు రాజా - రాజా - రాజా - రాజా

చ|| నీ రధ ఆశ్వముగా
నీ త్యాగ బంధము - నన్ను బంధించెనా
నీ ఆత్మ సారధిచే - నన్ను నడిపించుమా ||నా యేసు||

చ|| వేటగాని ఉరినుండి
నన్ను విడిపించినా - కనికర స్వరూపుడా
నా కన్నీటిని - నాట్యముగా మార్చితివా ||నా యేసు|

చ|| అరణ్య యాత్రలోన
నా దాగు చోటు నీవే - నా నీటి ఊట నీవే
అతికాంక్ష ణీయుడా - ఆనుకొనెద నీ మీద ||నా యేసు||

## 48. నా ప్రాణ ఆత్మ

ప|| నా ప్రాణ ఆత్మ శరీరం - అంకితం నీకే ప్రభూ
అంకితం నీకే ప్రభూ

చ|| పాపపు ఊబిలో మరణించిన నన్ను - పరమందు చేర్చుటకు
ప్రాణమిచ్చి నన్ను రక్షించిన - ప్రేమను మరువలేను
నీ కృపను మరువలేను ||నా ప్రాణ||

చ|| నన్ను నీ వలె మార్చుటకేగా - ఆత్మతో నింపితివి
ఆత్మతో సత్యముతో ఆరాధించి
ఆనంద ప్రవాహములో నీదరి చేరెదను ||నా ప్రాణ||

# 49. కలవర పడి

ప|| కలవర పడి నే కొండలవైపు నా - కన్ను లెత్తుదునా?
కొండలవైపు నా కన్నులెత్తి - కొదువతో నేను కుమిలెదనా?
నీవు నాకుండగా - నీవే నా అండగా
నీవే నా ఆత్మ దాహము తీర్చినా - వెంబడించిన బండవు

చ|| సర్వ కృపానిధివి
సంపదల ఘనివి
సకలము చేయగల నీవైపే నా
కన్నులెత్తి చూచెద ||కల||

చ|| నిత్యము కదలని
సీయోను కొండపై
యేసయ్యా నీదు ముఖము చూచుచూ
పరవశించి పాడెద ||కల||

## 50. నను విడువక

ప|| నను విడువక యెడబాయక
దాచితివా నీ చేతి నీడలో
యేసయ్యా నీ చేతి నీడలో

చ|| సిలువలో చాపిన రెక్కల నీడలో
సురక్షితముగా నన్ను దాచితివా
కన్నీటి బ్రతుకును నాట్యముగా మార్చి
ఆదరించిన యేసయ్యా ||నను||

చ|| ఉన్నత పిలుపుతో - నన్ను పిలిచి
నీవున్న చోటున నేనుండుటకై
పిలుపుకు తగిన మార్గము చూపి
నను స్థిరపరచిన యేసయ్యా ||నను||

# 51. నూతన యెరూషలేమ్ దిగి

ప|| నూతన యెరూషలేమ్ - దిగివచ్చుచున్నది
పెండ్లి కుమార్తె వలె - మహిమతో నిండి
స్వర్గమునందున్న - దేవుని యొద్దనుండి

చ|| శోభ కలిగిన - ఆ దివ్య నగరము
వర్ణింప శక్యము - కానిదియే
బహు సహస్రముల - సూర్యుని కంటే
ప్రజ్వలించుచున్నది - మహిమవలెను ||నూతన||

చ|| పరిపూర్ణమైన - సౌందర్యమును
పృథ్వికి ఆనందముగాను
భూరాజులందరు - మహిమ తెచ్చెడి
మహిమగల నగరము - ఇదియే ||నూతన||

చ|| ధగధగ మెరయు - సూర్యకాంతం వలె
జ్వలించుచున్న - దైవనగరమందు
నీతిమంతులే - సూర్యునివలెను
నిత్య నిత్యముగా - ప్రకాశించుచుందురు ||నూతన||

# 52. యేసయ్యా నా నిరీక్షణ

ప|| యేసయ్యా ...
నా నిరీక్షణ ఆధారమా
నా నిరీక్షణా ఆధారమా

చ|| ఈ ఒంటరి పయనంలో
నా జీవితానికి ఆశ్రయ దుర్గము నీవే
నాలోనే నీ వుండుము
నీ లోనే నను దాయుము ||యేసయ్యా||

చ|| షాలేము రాజా నీదు నామం
పోయబడిన పరిమళ తైలం
నీవే నా ప్రాణము
సీయోనే నా ధ్యానము ||యేసయ్యా||

## 53. ఊహల ఊట

ప|| ఊహలు - నాదు ఊటలు
నా యేసురాజా - నీలోనే యున్నవి
ఊహ కందవే - నీదు ఆశ్చర్య క్రియలు

చ|| నీదు కుడి చేతిలోన
నిత్యము వెలుగు తారగా
నిత్య సంకల్పము
నాలో నేరవేర్చుచున్నావు ||ఊహలు||

చ|| శత్రువులు పూడ్చినా
ఊటలన్నియు త్రవ్వగా
జలలు గల ఊటలు
ఇస్సాకునకు ఇచ్చినావు ||ఊహలు||

చ|| ఊరు మంచిదే గాని
ఊటలన్నియు చెడి పోయెనే
ఉప్పు వేసిన వెంటనే
ఊట అక్షయతా నొందెనే ||ఊహలు||

## 54. ఎవరున్నారు

ప|| ఎవరున్నారు ఈ లోకంలో
ఎవరున్నారు నా యాత్రలో
నీవే యేసయ్యా ఆనందము
నీవే యేసయ్యా ఆశ్రయము

చ|| ఎన్నిక లేని నన్ను నీవు - ఎన్నిక చేసితివే
ఏదరి కానక తిరిగిన నన్ను - నీదరి చేర్చితివే
నీదరి చేర్చితివే ||ఎవరు||

చ|| శోధనలో వేదనలో - కుమిలి నేనుండగా
నాదరి చేరి నన్నాదరించి నన్నిల బ్రోచితివే
నన్నిల బ్రోచితివే ||ఎవరు||

## 55. ఆశ్చర్యకరుడా నీదు కృపా

ప|| ఆశ్చర్యకరుడా నీదు కృపా - అనుదినం అనుభవించెద
ఆది అంతము లేనిది నీ కృప శాశ్వతమైనది

చ|| ప్రేమతో పిలచి నీతితో నింపి - రక్షించినది కృపయే
జయ జీవితమును చేసెదను - అమూల్యమైన కృపతో
||ఆశ్చర్య||

చ|| ఆకాశము కంటె ఉన్నతమైనది - నీ దివ్యమిన కృపయే
పలు మార్గములలో స్థిరపరచినది - నవనూతన కృపయే
||ఆశ్చర్య||

చ|| యేసయ్యా - నీ కృపాతిశయము నిత్యమూ కీర్తించెదను
నీ కృపను గూర్చి పాడెదను - ఆత్మానందముతో
||ఆశ్చర్య||

## 56. యుద్ధ వీరులం

ప|| యుద్ధ వీరులం - మనము యుద్ధ వీరులం
మహిమాత్మను పొందిన ప్రార్ధనా వీరులం
భయపడము జడియము
అపవాదిని ఎదిరించే ఆత్మ ఖడ్గ యోధులం

చ|| కృపకు ఆధారమగు - ఆత్మ పొందియున్నాము
పిరికి ఆత్మను పొంది - బానిసలము కాలేదు
బలహీనతలో - మనము బలవంతులమయ్యాము
శక్తిమంతుడగు యేసు - మనలో నిలిచి యుండగా ||యుద్ధ||

చ|| విశ్వాసమనే డాలు చేతితో పట్టుకొని
మహిమ శిరస్త్రాణమును - యేసు వలన పొందాము
సర్వాంగ కవచమును - ధరించుకొని యున్నాము
స్వీకృత పుత్రాత్మాయే - జయం మనకు ఇవ్వగా ||యుద్ధ||

హోసన్నా - హోసన్నా - హోసన్నా
యోధులమై సాగిపోదము

# 57. సీయోనులో నా యేసుతో

ప|| సీయోనులో - నా యేసుతో

సింహాసనము యెదుట - క్రొత్తపాట పాడెద

ఈ నిరీక్షణ నన్ను సిగ్గు పరచదు

చ|| సీయోను మూల రాయిగా నా యేసు నిలిచి యుండగా

ఆత్మ సంబంధమైన మందిరముగా

కట్టబడుచున్నాను - యేసుపై

||సీయోను||

చ|| సీయోను కట్టి మహిమతో - నా యేసు రానై యుండగా

పరిపూర్ణమైన పరిశుద్ధతతో

అతి త్వరలో ఎదుర్కొందును - నా యేసుని

||సీయోను||

## 58. నా జీవితం నీకంకితం

ప|| నా జీవితం - నీ కంకితం

కడవరకు సాక్షిగా - నన్ను నిలుపుమా - ప్రభూ

చ|| బీడుబారినా - నా జీవితం

నీ సిలువ జీవ ఊటలు - నన్ను చిగురింపజేసెనే

||నా జీవితం||

చ|| పచ్చని ఒలీవనై - నీ మందిరా వరణములో

నీ తోనే ఫలించెద - బ్రతుకు దినములన్నిట

||నా జీవితం||

# 59. సూర్యుని ధరించి

ప|| సూర్యుని ధరించి
చంద్రుని మీద నిలిచి
ఆకాశములో కనుపించె ఈమె ఎవరు?

చ|| ఆత్మల భారం - ఆత్మాభిషేకం
ఆత్మ వరములు - కలిగియున్న
మహిమ గలిగిన - సంఘమే ||సూర్యుని||

చ|| జయ జీవితము - ప్రసవించుటకై
వేదన పడుచు - సాక్షియైయున్న
కృపలో నిలిచిన - సంఘమే ||సూర్యుని||

చ|| ఆది అపోస్తలుల - ఉపదేశమునే
మకుటముగా - ధరించియున్న
క్రొత్త నిబంధన - సంఘమే ||సూర్యుని||

# ౬౦. జ్యోతిర్మయుడా

ప|| జ్యోతిర్మయుడా
నా ప్రాణ ప్రియుడా - స్తుతి మహిమలు నీకే
నా ఆత్మలో అనుక్షణం - నా అతిశయము నీవే
నా ఆనందము నీవే - నా ఆరాధన నీవే ||జ్యోతి||

చ|| నా పరలోకపు తండ్రి - వ్యవసాయకుడా
నీ తోటలోని - ద్రాక్షావల్లితో
నను అంటుకట్టి - స్థిరపరచావా ||జ్యోతి||

చ|| నా పరలోకపు తండ్రి - నా మంచి కుమ్మరి
నీ కిష్టమైన - పాత్రను చేయ
నను విసిరేయక - సారెపై ఉంచావా ||జ్యోతి||

చ|| నా తండ్రి కుమార - పరిశుద్ధాత్ముడా
త్రియేక దేవా - ఆది సంభూతుడా
నిను నేనేమని - ఆరాధించెద ||జ్యోతి||

# 61. పాడెద నేనొక

ప|| పాడెద నేనొక నూతన గీతం - పాడెద మనసారా
యేసయ్యా నీ నామమే గాక - వేరొక నామము లేదాయె

చ|| కలుషితమైన నదియై - నేను కడలియైన నీలో
కలిసి పోతినే - కలువరి దారిలో
కనబడదే యిక - పాపాల రాశి ||పాడెద||

చ|| పోరు తరగని - శిగ సెగలన్నియు
అణచె కృపాతిశయము
పొదయైన నా హృదయములోన
పొంగెనే అభిషేక తైలం ||పాడెద||

## 62. ఆదరణ కర్తవు

ప|| ఆదరణ కర్తవు - అనాథునిగ విడువవు
నీ తోడు నాకుండగా - ఒంటరిని కానెన్నడు

చ|| అల్పుడనైయున్న నన్ను - చేరదిసితివా
అనాది నీ ప్రేమయే - నన్నెంతో బలపరచెనే
ఆనంద భరితుడనై - వేచియుందును నీరాకకై

||ఆదరణ||

చ|| నీ నిత్య కృపలోనే - ఆదరణ కలిగెనే
నీ కృపాదానమే - నన్నిలలో నిలిపెనే
నీ నిత్య కృపలోనే - నన్ను స్థిరపరచు కడవరకు

||ఆదరణ||

యేసయ్యా! యేసయ్యా !
యేసయ్యా ! యేసయ్యా !!

## 63. సిలువలో వ్రేలాడే

ప|| సిలువలో - వ్రేలాడే నీ కొరకే
యేసు నిన్ను - పిలచుచుండె - ఆలస్యము నీవు చేయకుము

చ|| కల్వరి శ్రమలన్ని నీ కొరకే - ఘోర సిలువ మోసే క్రుంగు చునే
గాయములాచే బాధనొంది - రక్తము కార్చి హింస నొంది
||సిలువ||

చ|| నాలుక యెండెను దప్పిగొని - కేకలు వేసెను దాహమని
చేదు రసమును పానము చేసి - చేసెను జీవయాగమును
||సిలువ||

చ|| అగాధ సముద్ర జలములైనా - ఈ ప్రేమను ఆర్పజాలవుగా
ఈ ప్రేమ నీకై విలపించుచూ - ప్రాణము ధారా బోయుచునే
||సిలువ||

# 64. ఆకాంక్షతో

ప|| ఆకాంక్షతో - నేను కనిపెట్టుదును
ప్రాణేశ్వరుడైన - యేసుని కొరకై

చ|| పావురము - పక్షులన్నియును
దుఃఖారావం - అనుదినం చేయునట్లు
దేహవిమోచనము కొరకై నేను
మూల్గుచున్నాను సదా ||ఆకాంక్ష||

చ|| గువ్వలు - గూళ్ళకు ఎగయునట్లు
శుద్ధులు తమ - గృహమును చేరుచుండగా
నా దివ్య గృహమైన - సీయోనులో
చేరుట నా ఆశయే ||ఆకాంక్ష|

# 65. ఇంతగ నన్ను

ప|| ఇంతగ నన్ను - ప్రేమించినది
నీ రూపమునాలో - రూపించుటకా
ఇదియే - నాయెడ నేకున్న నిత్య సంకల్పమా

చ|| శ్రమలలో సిలువలో - నీ రూపు నలిగినదా
శిలనైనా నన్ను - నీవలె మార్చుటకా
శిల్ప కారుడా - నా యేసయ్యా
మలుచు చుంటివా - నీ పోలికగా ||ఇదియే||

చ|| తీగలు సడలి - అపస్వరములమయమై
మూగబోయనే - నా స్వర మండలము
అమరజీవ - స్వరకల్పనలు
నా అణువణువునా - పలికించితివా ||ఇదియే||

చ||

ఏమియ్యగలనయ్యా - నీ దివ్యసేవకు ||ఇదియే||

## 66. నా యెదుట నీవు

ప|| నా యెదుట నీవు - తెరచిన తలుపులు
వేయ లేరుగా - ఎవ్వరు వేయలేరుగా
నీవు తెరచిన తలుపులు

చ|| రాజుల రాజా - ప్రభువుల ప్రభువా
నీకు సాటి - ఎవ్వరు లేరయా
నీ సింహాసనం - నా హృదయాన
నీ కృపతోనే - స్థాపించు రాజా ||నా ఎదుట||

చ|| కరుణామయుడా - కృపాసనముగా
కరుణా పీఠాన్ని - నీవు మార్చావు
కృప పొందునట్లు - నాకు ధైర్యమిచ్చి
నీ సన్నిధికి - నన్ను చేర్చితివా ||నా ఎదుట||

చ|| ప్రధాన యాజకుడా - నా యేసురాజా
నిత్య యాజకత్వము - చేయుచున్నవాడా
యాజక రాజ్యమైన - నిత్య సీయోను
నూతన యెరూషలెం - కట్టుచున్నవాడా ||నా ఎదుట||

# 67. శ్రీమంతుడా

ప|| శ్రీమంతుడా - యేసయ్యా
నా ఆత్మకు అభిషేకమా
నా అభినయ సంగీతమా ||శ్రీమంతుడా||

చ|| సిలువధారి - నా బలి పీఠమా
నీ రక్తపు కోట - నాకు నివాసమా
నన్ను నీవు పిలచిన - పిలుపు రహస్యమా
ఇదియే నీ త్యాగ - సంకేతమా ||శ్రీమంతుడా||

చ|| మహిమగల పరిచర్య - పొందినందున
అధైరపడను - కృప పొందినందున
మహిమతో నీవు - దిగి వచ్చువేళ
మార్పు నొందెద - నీ పోలికగా ||శ్రీమంతుడా||

చ|| సీయోను శిఖరము - సింహాసనము
వరపుత్రులకే - వారసత్వము
వాగ్ధనములన్ని - నెరవేర్చు చుంటివా
వాగ్ధాన పూర్ణుడా - నా యేసయ్యా ||శ్రీమంతుడా||

# 68. స్తుతి స్తోత్రములు

ప|| స్తుతి స్తోత్రములు చెల్లింతును
స్తుతి గీతమునే పాడెదను
హోసన్నా ... హోసన్నా

చ|| ప్రభు ప్రేమకు నే పాత్రుడనా?
ప్రభు కృపలకు నే నర్హుడనా?
హోసన్నా ... హోసన్నా...
నను కరుణించిన నా యేసుని
నా జీవిత కాలమంతా స్తుతించెదను
హల్లెలూయా - హల్లెలూయా ||స్తుతి||

చ|| యేసుని ప్రేమను చాటెదను
నా యేసుని కృపలను ప్రకటింతును
హల్లెలూయా - హల్లెలూయా
యేసుకు సాక్షిగా నేనుందును
నా యేసు కొరకె నే జీవింతును
హల్లెలూయా - హల్లెలూయా ||స్తుతి||

# ౬౨. అబ్రహాము దేవుడవు

ప|| అబ్రహాము దేవుడవు - ఇస్సాకు దేవుడవు
యాకోబు దేవుడవు - నాకు చాలిన దేవుడవు
యేసయ్యా నా యేసయ్యా - యేసయ్యా నా యేసయ్యా

చ|| అబ్రహాము విశ్వాసముతో స్వదేశము విడిచెను
పునాదులుగలపట్టణము కై వేచి జీవించెను
అబ్రహాముకు చాలిన దేవుడవు నీవేనయ్యా
యేసయ్యా నా యేసయ్యా - యేసయ్యా నా యేసయ్యా
||అబ్రహాము||

చ|| ఇస్సాకు విధేయుడై బలియాగమాయెను
వాగ్ధానాన్ని బట్టి మృతుడై లేచెను
ఇస్సాకుకు చాలిన దేవుడవు నీవేనయ్యా
యేసయ్యా నా యేసయ్యా - యేసయ్యా నా యేసయ్యా
||అబ్రహాము||

చ|| యాకోబు మోసగాడై తండ్రి ఇంటిని విడిచెను
యాకోబు ఇశ్రాయేలై తండ్రి ఇంటికి చేరెను
యకోబుకు చాలిని దేవుడవు నీవేనయ్యా
యేసయ్యా నా యేసయ్యా – యేసయ్యా నా యేసయ్యా
||అబ్రహాము||

# ౭౦. స్తుతి గానమా

ప||  స్తుతి గానమా -  నా యేసయ్యా
నీ త్యాగమే -  నా ధ్యానము
నీ కోసమే -  నా శేష జీవితం ||స్తుతి||

చ||  నా హీన స్థితి చూచి
నా రక్షణ శృంగమై
నా సన్నిధి నీ తోడని
నను ధైర్యపరచినా... నా నజరేయుడా ||స్తుతి||

చ||  నీ కృప పొందుటకు
ఏ యోగ్యత లేకున్నను
నీ నామ ఘనతకే నా
శాశ్వత నీ కృపతో... నన్ను నింపితివా ||స్తుతి||

# ౭1. యెడబాయని

ప|| యెడబాయని నీ కృపలో - నడిపించిన నా దేవా
దయగల్గిన నీ ప్రేమలో - నను నిలిపిన నా ప్రభువా
నీ కేమి చెల్లింతు - నా ప్రాణమర్పింతు ||యెడ||

చ|| నశించి పోయే నన్ను నీవు - యెంతో ప్రేమతో ఆదరించి
నిత్యములో నను నీ స్వాస్థ్యము ముగ - రక్షణ భాగ్యము నొసగితివే
నీ కేమి చెల్లింతు - నా ప్రాణమర్పింతు ||యెడ||

చ|| నా భారములు నీవే భరించి - నా నీడగ నాకు తోడైయుండి
చెదరిన నా హృది బాధలన్నిటిని — నాట్యముగానేమార్చితివి
నీ కేమి చెల్లింతు - నా ప్రాణమర్పింతు ||యెడ||

చ|| అనుదినము నీ ఆత్మలోనే - ఆనంద మొసగిన నా దేవా
ఆహా రక్షక నిన్ను స్తుతించెద- ఆనంద గీతము నేపాడి
నీ కేమి చెల్లింతు - నా ప్రాణమర్పింతు ||యెడ||

# ౭౭. యేసయ్యా నీవే నాకని

ప|| యేసయ్యా నీవే నాకని
వేరెవ్వరు నాకు లేరని
వేనోళ్ళ కొనియాడినా
నా ఆశలు తీరవే ||కృప||
కృప వెంబడి కృపను పొందుచూ
కృపలో జయగీతమే పాడుచూ
కృపలో జయగీతమే పాడుచూ

చ|| ఉన్నత ఉపదేశమందున
సత్తువగల సంఘమందున
కంచెగల తోటలోనా
నన్ను స్థిరపరచినందున ||కృప||

చ|| సృష్టి కర్తవు నీవేనని
దైవిక స్వస్థత నీలోనని
నా జనులు ఇక ఎన్నడు
సిగ్గు పడరంటివే ||కృప||

# 73. కృపా సత్య

ప|| కృపా సత్య సంపూర్ణుడా
సర్వలోకానికే చక్రవర్తివి నీవే యేసయ్యా
నా సన్మానికేమహానీయుడవు నీవేనయ్యా

చ|| ఎర్ర సముద్రము నీ ఆజ్ఞ మేరకు రహదారిగా మారగా
దాటిరే నీ జనులు బహు క్షేమముగా
ఆ జలములలోనే శత్రు సైన్యములు మునిగి పోయెనే
||కృప||

చ|| నూతన క్రియను చేయుచున్నానని నీవు సెలవియ్యగా
నా ఎడారి జీవితమే సుఖ సౌఖ్యము కాగా
నా అరణ్య రోధన ఉల్లాసముగా మారిపోయెనే
||కృప||

చ|| నైవేద్యములు దహన బలులు నీవు కోరవుగా
నా ప్రాణాత్మ శరీరము బలి అర్పణ కాగా
నా జిహ్వ బలులు స్తోత్రబలులుగ మారిపోయెనే
||కృప||

## 74. ఆనందింతు నీలో

ప|| ఆనందింతు నీలో దేవా - అనుదినం నిను స్తుతించుచు
మధురమైన నీ నామమునే - మరువక ధ్యానించెద ప్రభువా

చ|| ఆత్మ నాదా అదృశ్య దేవా - అఖిల చరాలకు ఆధారుండా
అనయము నిను మది కొనియాడుచునే ఆనందితు ఆశతీర
||ఆనం||

చ|| నాదు జనములు నను విడచినను- నన్ను నీవు విడువకుండ
నీ కను దృష్టి నాపైనుంచి - నాకు రక్షణ శృంగమైన
||ఆనం||

చ|| శ్రేష్టమగు నీ స్వాస్థ్యము కొరకై - మేఘమందు రానైయున్న
ఆ గడియ ఎపుడో ఎవరికి తెలుసు
అంతం వరకును భద్రపరచుము ||ఆనం||

# 75. నీ కృపా నాకు చాలును

ప|| నీ కృపా నాకు చాలును
నీ కృప లేనిదే నే బ్రతుక లేను

చ|| జలరాసులన్ని ఎకరాశిగా - నిలిచిపోయెనే నీ జనుల ఎదుట
అవి భూకంపాలేయైనా - పెను తూఫానులే యైనా
నీ కృపయే శాసించునా - అవి అణగి పోవునా
||నీ కృపా||

చ|| నా జన్మ భూమి వికటించగా - మారిపోయెనే మరు భూమిగా
నీ కౌగిలి నను దాచెనే - నీ త్యాగమే నను దోచెనే
నీ కృపయే నిత్యత్వమా - నీ స్వాస్థ్యమే అమరత్వమా
||నీ కృపా||

చ|| జగదుత్పత్తికి ముందుగానే - ఏర్పరచుకొని నన్ను పిలిచితివా
నీ పిలుపే స్థిరపరచెనే - నీ కృపయే బలపరచెనే
నీ కృపయే ఈ పరిచర్యను - నాకు అనుగ్రహించెను
||నీ కృపా||

## 76. నీ ప్రేమే నన్ను

ప|| నీ ప్రేమే నన్ను ఆదరించేను
సమయోచితమైన నీ కృపయే నన్ను దాచి కాపాడెను

చ|| చీకటి కెరటాలలో కృంగిన వేళలో
ఉదయించెను నీ కృప నా యెదలో
చెదరిన మనసే నూతనమాయెనా
మనుగడయే మరో మలుపు తిరిగేనా ||నీ ప్రేమే||

చ|| బలసూచకమైనా మందసమా నీకై
సజీవ యాగమై యుక్తమైన సేవకై
ఆత్మాభిషేకముతో నను నింపితివా
సంఘ క్షేమమే నా ప్రాణ మాయెనా ||నీ ప్రేమే||

# ౭౭. సన్నుతించెదను

ప|| సన్నుతించెదను - దయాళుడవని
యెహోవా నీవే దయాళుడవని
నిను సన్నుతించెదను

చ|| సర్వ సత్యములో నను నీవు నడిపి
ఆదరించిన - పరిశుద్ధాత్ముడా
కృపాధారము నీవెగా - షాలేము రాజా
నిను సన్మానించెదను ||సన్ను||

చ|| నీ కను చూపుల పరిధిలో నన్ను నిలిపి
చూపితివా నీ వాత్సల్యమును
కృపానిధివి నీవెగా - నా యేసు రాజా
నిను సన్మానించెదను ||సన్ను||

## 78. సర్వాంగ సుందరా

ప|| సర్వాంగ సుందరా సద్గుణశేఖరా
యేసయ్యా నిన్ను సీయోనులో చూచెద
పరవశించి పాడుచూ పరవళ్ళు త్రొక్కెద

చ|| నా ప్రార్ధన ఆలకించు వాడా
నా కన్నీరు తుడుచు వాడా
నా శోధనలన్నిటిలో ఇమ్మానియేలువై
నాకు తోడై నిలిచితివా ||సర్వాంగ||

చ|| నా శాపములు బాపినావా
నా ఆశ్రయ పురమైతివా
నా నిందలన్నిటిలో యెహోషువ పాతువై
నాకు న్యాయము తీర్చితివా ||సర్వాంగ||

చ|| నా అక్కరలు తీర్చినావా
నీ రెక్కల నీడకు చేర్చినావా
నా అపజయాలన్నిటిలో యెహోవా నిస్సివై
నాకు జయ ధ్వజమైతివా ||సర్వాంగ||

# ౭౯. హాల్లెలూయా ప్రభు యేసుకే

ప|| హల్లెలూయా ప్రభు యేసుకే
సదాకాలము పాడెదను హల్లెలూయా

చ|| ఆనంద మానంద మానందమే
శాశ్వత ప్రేమచే నన్ను ప్రేమించి
సొంత పుత్రునిగా మార్చినది నా జీవిత భాగ్యమే ||హల్లె||

చ|| ఆనంద మానంద మానందమే
ఆనంద తైలంతో అభిషేకించి
అతిపరిశుద్ధ స్థల ప్రవేశమిచ్చె నా జీవిత భాగ్యమే ||హల్లె||

చ|| ఆనంద మానంద మానందమే
జ్యోతియైన సీయోన్ నివాసమే
తండ్రి కుడిపార్శ్వ నిరీక్షణయే నా జీవిత భాగ్యమే ||హల్లె||

## 80. రాజుల రాజుల రాజు

ప|| రాజుల రాజుల రాజు సీయోను రారాజు
సీయోను రారాజు నా యేసు
పైనున్న యెరూషలేము నా గృహము

చ|| తల్లి గర్భము నుండి వేరు చేసి
తండ్రి ఇంటి నుండి నన్ను పిలిచి
సీయోను కొరకే నన్ను ఏర్పరచిన
సీయోను రారాజు నా యేసు ||రాజుల||

చ|| నిషేధించబడిన రాయి
సీయోనులో మూల రాయి
ఎన్నికలేని నన్ను ఎన్నుకొనిన
సీయోను రారాజు నా యేసు ||రాజుల||

## 81. యేసు రక్తము

ప|| యేసు రక్తము రక్తము రక్తము
అమూల్యమైన రక్తము
నిష్కళంకమైన రక్తము

చ|| ప్రతి ఘోర పాపమును కడుగును
మన యేసయ్య రక్తము
బహు దుఃఖములో మునిగెనే
చెమట రక్తముగా మారెనే ||యేసు రక్తము||

చ|| మనస్సాక్షిని శుద్ధి చేయును
మన యేసయ్య రక్తము
మన శిక్షను తొలగించును
సంహారమునే తప్పించును ||యేసు రక్తము||

చ|| మహా పరిశుద్ధ స్థలములో చేర్చును
మన యేసయ్య రక్తము
మన ప్రధాన యాజకుడు
మనకంటే ముందుగా వెళ్ళెను ||యేసు రక్తము||

## ౮౨. ప్రేమామృతం

ప|| ప్రేమామృతం నీ సన్నిధి
నిత్యము నా పెన్నిధి

చ|| నీ కృప నన్నాదరించేనులే
భీకర తూఫాను సుడిగాలిలో
కరములు చాచి నను చేరదీసి
పరిశుద్ధుడా నీబస చేర్చినావు ||ప్రేమా||

చ|| కమ్మని వెలుగై నీవున్నావులే
చిమ్మ చీకటి కెరటాలలో
చీకటి తెరలు తొలగించినావు
నీతి భాస్కరుడా నీవు నాకున్నావు ||ప్రేమా||

## 83. యేసయ్యా నీ కృపా

ప|| యేసయ్యా నీకృపా నను అమరత్వానికి
అర్హునిగా మార్చెను యేసయ్యా నీ కృపా

చ|| నీ హస్తపు నీడకు పరుగెత్తగా
నీ శాశ్వత కృపతో నింపితివా
నీ సన్నిధిలో దీనుదనై
కాచుకొనెద నీ కృప ఎన్నడు ||యేసయ్యా||

చ|| నీ నిత్య మహిమకు పిలిచితివా
నీ స్వాస్థ్యముగా నన్ను మర్చితివా
ఆత్మాభిషేకముతో స్థిరపరచిన
ఆరాధ్యుడా నిన్నే ఘనపరతును ||యేసయ్యా||

చ|| గువ్వవలె నే నెగిరి నిను చేరనా
నీ కౌగిట నేనొదిగి హర్షించనా
ఈ కోరిక నాలో తీరునా?
రాకడలోనే తీరును ||యేసయ్యా||

# 84. యేసయ్యా నా హృదయ

ప|| యేసయ్యా నా హృదయ స్పందన నీవేకదా
విశ్వమంతా నీ నామము ఘననీయము

చ|| నీవు కనిపించని రోజున
ఒక క్షణమొక యుగముగా మారెనే
నీవు నడిపించిన రోజున
యుగయుగాల తలపు మది నిండెనే ||యేసయ్యా||

చ|| నీవు మాట్లాడని రోజున
నా కనులకు నిద్దుర కరవాయనే
నీవు పెదవిప్పిన రోజున
నీ సన్నిధి పచ్చిక బయలాయెనే ||యేసయ్యా||

చ|| నీవు వరునిగా విచ్చేయు వేళ
నా తలపుల పంట పండునే
వధువునై నేను నిను చేరగా
యుగయుగాలు నన్నేలు కొందువనే ||యేసయ్యా||

# 85. నా కెంతో ఆనందం

ప|| నా కెంతో ఆనందం నీ సన్నిధి - ప్రభువా
నీలో నేనుండుటయే అదే నా ధన్యతయే

cha|| ఏ అపాయము నను సమీపించక
ఏ రోగమైనను నా దరికి చేరక
నీవు నడుపు మార్గములో నా పాదము కందక
నీ దూతలే నన్ను కాపాడితిరా ||నా కెంతో||

చ|| నా వేదనలో నిన్ను వేడుకొంటిని
నా రోదనలో నీకు మొర్రపెట్టితిని
నా కన్నీటిని తుడిచి నీ కౌగిట చేర్చితివా
నా కన్నా తండ్రివై కాపాడు చుంటివా ||నా కెంతో||

చ|| నూతన యెరూషలేం నా గమ్యమేనని
నా కొరకు నీవు సిద్ధపరచు చుంటివా
నీవుందు స్థలములో నేనుండ గోరెదను
నా వాంఛ అదియే శ్రీ యేసయ్యా ||నా కెంతో||

## 86. వీనులకు విందులు

ప|| వీనులకు విందులు చేసే యేసయ్య సుచరిత్ర
వేగిరమే వినుటకు రారండి ఓ సోదరులారా!

చ|| రండి వినరారండి
యేసయ్య ఎవరో తెలిసికొన రారండి
నీపాప భారం తొలగించేది యేసయ్యేనండి
మోక్షానికి మార్గం చూపించేది యేసయ్యేనండి
||వీనులకు||

చ|| రండి వచ్చి చూడండి
యేసయ్య చేసే కార్యములు చూడండి
నీ వ్యాధి బాధలు తొలగించేది యేసయ్యేనండి
శాంతి సుఖములు కలిగించేది యేసయ్యేనండి
||వీనులకు||

చ|| సృష్టికర్తను మరచావు నీవు
సృష్టిని నీవు పూజింప తగునా
భూమ్యాకాశములు సృష్టించింది యేసయ్యేనండి
నిను నూతన సృష్టిగ మార్చేది యేసయ్యేనండి
||వీనులకు||

## 87. నా విమోచకుడా

ప|| నా విమోచకుడా యేసయ్యా
నీ జీవన రాగాలలో
నీ నామమే ప్రతిధ్వనించెనే

చ|| నీతిమంతునిగా నన్ను తీర్చి
నీదు ఆత్మతో నన్ను నింపినందున
నీవు చూపిన నీ కృప నేమరువలేను ||నా విమో||

చ|| జీవ వాక్యము నాలోన నిలిపి
జీవ మార్గములో  నడిపించి నందున
జీవాధిపతి నిను నే విడువలేను ||నా విమో||

చ|| మమత లూరించె వారెవరు లేరని
నిరాశల చెరనుండి  విడిపించి నందున
నిన్ను స్తుతించకుండా నేనుండలేను ||నా విమో||

## 88. అగ్ని మండించు

ప|| అగ్ని మండించు నాలో అగ్ని మండించు
పరిశుద్ధత్ముడా నాలో అగ్ని మండించు
నాలో అగ్ని మండించు

చ|| అగ్ని మండుచుండెనే పొద కాలి పోలేదులే
ఆ అగ్నిలో నుండే నీవు మోషేను దర్శించినావు ||అగ్ని||

చ|| అగ్ని కాల్చి వేసెనే సిద్ధం చేసిన అర్పణను
ఆ అగ్ని ద్వారానే నీవు గిద్యోన్ని దర్శించినావే ||అగ్ని||

చ|| అగ్ని కాన రానందున వారు సిగ్గు పడిపోయిరే
నీ అగ్ని దిగి రాగా నీవు ఏలియాను ఘనపరచినావే ||అగ్ని||

చ|| ప్రాణ ఆత్మ శరీరము నీకే అర్పించుచున్నానయ్యా
నీ ఆత్మ వరములతో నన్ను అలంకరింపుమయ్యా ||అగ్ని||

# ౭౨. నా దీపము

ప|| నా దీపము - యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలోనైనా జడివానలోనైనా
ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము - నీవు వెలిగించిన దీపము

చ|| ఆరని దీపమై దేదీప్యమానమై
నా హృదయ కోవెలపై దీపాల తోరణమై
చేసావు పండుగ - వెలిగావు నిండుగా ||నా దీపము||

చ|| మారని నీ కృప నను వీడనన్నది
మర్మాల బడిలోన సేద దీర్చుచున్నది
మ్రోగించుచున్నది - ప్రతి చోట సాక్షిగా ||నా దీపము||

చ|| ఆగని హోరులో ఆరిన నేలపై
నాముందు వెలసితివే సైన్యములకధిపతివై
పరాక్రమశాలివై - నడిచావు కాపరిగా ||నా దీపము||

# ౨౦. నా మార్గము నకు

ప|| నా మార్గము  నకు దీపమైన
నా యేసునితో సదా సాగెద

చ|| గాడాంధకారపు లోయలలో -  మరణ భయము నన్ను క్రమ్మినను
ఆత్మయందు నేను క్రుంగిపోవక -  అనుదినం ఆనందింపచేయునట్టి
ఆత్మనాధునితో సాగెదను ||నా మార్గ||

చ|| నా యొక్క ప్రయత్నములన్నియును -  నిష్ఫలముగ అవి మారినను
నా యొక్క ఆశలు అన్నియును -  నిరాశలుగ మారిపోయినను
నిరీక్షణతో నే సాగెదను ||నా మార్గ||

చ|| సమస్తమైన నా భారములు -  సంపూర్ణముగ ప్రభు తీర్చునుగా
నా సన్నిధి నీకు తోడుగా -  వచ్చునని సెలవిచ్చిన
నా దేవునితో సాగెదను ||నా మార్గ||

చ|| ప్రతి ఫలము నేను పొందుటకు -  నిరీక్షణతో నున్న ధైర్యమును
పలుశ్రమలందును విడువకుండ -  ప్రాణాత్మ దేహము సమర్పించి
ప్రియుని ముఖం చూచి సాగెదను ||నా మార్గ||

# ౯1. యెహోవాయే నా కాపరి

ప|| యెహోవాయే నా కాపరిగా
నా కేమి కొదువగును

చ|| పచ్చికగల చోట్లను - నన్నాయన పరుండజేయును
శాంతియుత మైన జలములకు - నన్నాయనే నడిపించును
||యెహోవాయే||

చ|| గాఢాంధకారపు లోయలలో - నడచినా నేను భయపడను
నీదుడ్డు కర్రయు నీ దండమును - నా తోడైయుండి నడిపించును
||యెహోవాయే||

చ|| నా శత్రువుల యెదుట నీవు - నా భోజనము సిద్ధపరచితివి
నా తల నూనెతో నంటి యుంటివి - నా గిన్నె నిండి పోర్లుచున్నది
||యెహోవాయే||

చ|| నా బ్రతుకు దినములన్నియును - కృపా క్షేమాలే వెంట వచ్చును
నీ మందిరము లోనే చిరకాలము - నివాసము చేయ నాశింతును
||యెహోవాయే||

# ౯౭. సిలువలో నీ రూపమే

ప|| సిలువలో నీ రూపమే
రక్తమయమాయె  నా కోసమే
ఎందుకో ఎందుకో అంతులేదా నీ ప్రేమకు

చ|| కపట ముద్దులు -  మోమున గుద్దులు
కఠిన గాయాలు -  కందిన నీ వళ్ళు
కారిన రక్తం - పారెను ఏరులై
కలుషాత్ముడ -  నను కడుగనేగా ||సిలువలో||

చ|| అన్నెం పున్నెం - ఎరుగని నీవు
అక్రమ మన్యాయం -  అసలే ఎరుగవు
అన్యాయము నీకు -  న్యాయము చెప్పేనా
అరుపుల కేకల - అలజడిలోన ||సిలువలో||

# ౯౩. ప్రేమా – ప్రేమా

ప|| ప్రేమా - ప్రేమా - ప్రేమా - ప్రేమా
నా ప్రభుని ప్రేమా - మారునా కాలం మారినా

చ|| తల్లివలె నా కౌగిటిలో - ఉంచుకొని నను పెంచెనుగా
శత్రువగు అపవాది తంత్రము
ఎదిరించుటకు శక్తి నొసంగెను
మారదు - మారదు - మారదు ||ప్రేమా||

చ|| సూర్య చంద్రులు మారినను
భూమి పునాదులు కదిలినను
సముద్రమే ముందుకు పొంగినను
యేసుని ప్రేమా నాపై ఎపుడు
మారదు - మారదు – మారదు ||ప్రేమా||

చ|| పంచభూతములు మహావేంద్రమున
కరిగి నశించిపోయినను
ఆకాశములు మహాధ్వనులతో
చేయుచు వస్త్రముగా తొలగినను
మారదు - మారదు - మారదు ||ప్రేమా||

చ|| కాపరియై కృపచూపుచున్న
కాపాడెను ప్రభు గతకాలం
కృతజ్ఞతతో స్తుతి స్తోత్రం చేసి
నిరీక్షింతును ప్రభు రాకడ వరకు
మారదు - మారదు - మారదు ||ప్రేమా||

# ౯4. సిలువలో ఆ సిలువలో

ప|| సిలువలో ఆ సిలువలో - ఆఘోర కల్వరిలో
తులువల మధ్యలో - వ్రేలాడిన యేసయ్యా
వెలియైన యేసయ్యా బలియైన యేసయ్యా
నిలువెల్ల నలిగితివా - నీవెంతో అలసితివా

చ|| నేరము చేయని నీవు - ఈ ఘోర పాపికొరకు
భారమైన సిలువ మోయలేక మోసావు
కొరడాలు చెళ్ళని చీల్చనే - నీ సుందర దేహమునే
తడిపెను నీ తనువునే - రుధిరంపు ధారలే ||వెలి||

చ|| వధకు సిద్ధమైన గొర్రెపిల్ల వోలె
మోమున ఉమ్మి వేయ - మౌనివైనావే
దూషించి అపహసించి హింసించిరా నిన్ను
ఊహకు అందదు - నీ త్యాగమేసయ్యా ||వెలి||

చ|| నాదు పాపమే నిన్ను - సిలువకు గురి చేసెన్
నాదు దోషమే నిన్ను - అణువణువున హింసించెన్
నీవు కార్చిన రక్త ధారలే - నా రాక్షణాధారం
సిలువను చేరెదను - విరిగిన హృదయము తోను ||వెలి||

# ౨౫. ఆరని ప్రేమ ఇది

ప|| ఆరని ప్రేమ ఇది ఆర్పజాలని జ్వాల ఇది
అతి శ్రేష్టమైనది అంతమే లేనిది అవధులే లేనిది
అక్షయమైన ప్రేమ ఇది
కలువరి ప్రేమ ఇది - క్రీస్తు కలువరి ప్రేమ ఇది

చ|| సింహాసనమునుండి సిలువకు దిగి వచ్చినది
బలమైనది మరణము కన్నా మృతిని గెలిచి లేచినది
ఇది సజీవమైనది ఇదే సత్యమైనది ఇదే నిత్యమైనది
కల్వరి ప్రేమ ఇది క్రీస్తు కల్వరి ప్రేమ ఇది ||ఆరని||

చ|| నా స్థానమందు నిలిచి నా శిక్షనే భరియించి
క్రయ ధనమును చెల్లించి గొప్ప రక్షణ నిచ్చినది
నాకు విలువ నిచ్చినది నన్ను వెలిగించినది
ఆ ఉన్నత రాజ్యమందు నాకు స్థానమిచ్చినది
ఉన్నత ప్రేమ ఇది అత్యున్నత ప్రేమ ఇది ||ఆరని||

చ|| భూరాజులు అధిపతులు రాజ్యాలు అధికారాలు
చెరయైనా ఖడ్గామైనా కరవైనా ఎదురైనా
ఎవరు ఆర్పలేనిది ఎవరు ఆపలేనిది
ప్రవహించుచున్నది ప్రతి పాపి చెంతకు
ప్రేమ ప్రవాహమిది క్రీస్తు ప్రేమ ప్రవాహమిది ||ఆరని||

# ౯౬. వినలేదా నీవు

ప|| వినలేదా నీవు -  గేత్సెమనేలో
వ్యాకుల - రోదనను
ప్రాణనాధుడు -  పాపులకై
విజ్ఞాపన -  చేయుచుండె

చ|| భరించజాలని - భారము వలన
దేహము కృశించి - క్షీణించెనుగా
దాహము సహించి తండ్రి సన్నిధిలో
బాధతో - విలపించెగా ||వినలేదా||

చ|| వచ్చితినే - చిత్తము చేయ
ఇచ్చెదను - నేను నా శరీరం
నీ చిత్తమే  - సిద్ధించునుగాకని
పలుకుచు ప్రార్థించెను ||వినలేదా||

చ|| తొలగించు మీ గిన్నె - నీ చిత్తమైతే
తనయుడు తండ్రిని - వేడిన వేళలో
స్వేద బిందువులు -  రక్తమై మారి
నేలను కారెనుగా ||వినలేదా||

# ౯౭. రక్తం యేసు రక్తం

ప|| రక్త యేసు రక్తం
ప్రతి పాపములను కడుగును
ప్రతి అవయములను శుద్ధీకరించును

చ|| ఆదికాలపు అద్భుతములతో
అన్ని వ్యాధులు స్వస్థ పరచితివి
ఆత్మలను రక్షించుమయ్యా
ఆత్మ నాధుడ యేసయ్యా ||రక్తం||

చ|| రోగ బాధలు వేదనలకు
లోనైయున్న మా శరీరములకు
రోగం తీర్చి బాధలు బాపి
కార్చితివి నీ రక్తం ద్వారా ||రక్తం||

చ|| రోగుల పరం వైద్యుడనీవే
దివ్య ఔషధం నీవే గదయ్యా
రోగ శాంతి నియ్యుము దేవా
మారని యేసయ్యా నీ శక్తి ద్వారా ||రక్తం||

# ౯8. కృపలను తలంచుచు

ప|| కృపలను తలంచుచు
ఆయుష్కాలమంతా ప్రభుని
కృతజ్ఞతతో స్తుతింతున్

చ|| కన్నీటి లోయలలో నే కృంగిన వేళలలో
నింగిని చీల్చి వర్షము పంపి
నింపెను నా హృదయం - యేసు ||కృప||

చ|| రూపింపబడుచున్న - యే ఆయుధ ముండినను
నాకు విరోధమై వర్ధిల్లదుయని
చెప్పిన మాట సత్యం - ప్రభువు ||కృప||

చ|| సర్వోన్నతుడైన నా దేవునితో చేరి
సతతము తన కృప వెల్లడి చేయ
శుద్ధులతో నిల్పెను - యిహలో ||కృప||

చ|| హాల్లెలూయా ఆమేన్ - హా! నాకెంతో ఆనందమే
సీయోన్ నివాసము నా కెంతో ఆనందం
ఆనందమానందమే - ఆమేన్ ||కృప||

# ౨౨. పదివేలలో

ప|| పదివేలలోని అతికాంక్షణీయుడు
ఎంతో - వికారుడాయెన్

చ|| నా నిమిత్తమే శాపగ్రస్థుడై
ఘోరసిలువను మోసి వహించెన్
ఈ గొప్ప ప్రేమ నేను మరువన్ జీవిత కాలములో ||పది||

చ|| గాయములను శిక్షానిందను
నా శాంతి నిమిత్తమే గదా
నీ శరీరములో పొందితివి నా ప్రియ యేసుదేవా ||పది||

చ|| అన్యాయమైన తీర్పును పొంది
వ్రేలాడెను హీన దొంగల మధ్య
సింహాసనమున నీతో నేనుండి సదా పాలించుటకే ||పది||

చ|| మరణము ద్వారా కృప నొసంగి
అక్షయ జీవము నిచ్చితివి
మహిమనుండి అధిక మహిమ పొంది
మార్పు నొందుటకే ||పది||

చ|| నీ రూపం చూచి సిలువను మోసి
నీతో నడచి సేవను చేసి
నా ప్రాణము నీకే అర్పించెదను
కడవరకు కాపాడుము ||పది||

## 100. సుగుణాలా సంపన్నుడా

ప|| సుగుణాల సంపన్నుడా
స్తుతి గానాల వారసుడా
జీవింతును నిత్యము నీ నీడలో
ఆస్వాదింతును నీ మాటల మకరందము

చ|| యేసయ్య నీతో జీవించగానే
నా బ్రతుకు బ్రతుకుగా మారేనులే
నాట్యమాడెను నా అంతరంగము
ఇది రక్షణానంద భాగ్యమే ||సుగుణా||

చ|| యేసయ్య నిన్ను వెన్నంటగానే
ఆజ్ఞల మార్గము కనిపించెనే
నీవు నన్ను నడిపించగలవు
నేను నడవవలసిన త్రోవలో ||సుగుణా||

చ|| యేసయ్య నీ కృప తలంచగానే
నా శ్రమలు శ్రమలుగా అనిపించలేదే
నీవు నాకిచ్చే మహిమ ఎదుట
ఇవి ఎన్న తగినవి కావే ||సుగుణా||

# 101. కలువరి గిరిలో

ప|| కలువరి గిరిలో సిలువధారియై
వ్రేలాడితివా నా యేసయ్యా

చ|| అన్యాయపు తీర్పునొంది ఘోరమైన శిక్షను
ద్వేషాగ్ని జ్వాలలో - దోషివై నిలిచావా?
నా దోష క్రియలకై సిలువలో బలియైతివా?
నీ ప్రాణ క్రయధనముతో రక్షించితివా? ||కలువరి||

చ|| దారి తప్పిపోయిన గొర్రెనై తిరిగాను
ఏ దారి కానరాక సిలువ దరికి చేరాను
ఆఖరి రక్తపు బొట్టును నా కొరకై ధారవోసి
నీ ప్రాణ త్యాగముతో విడిపించితివా ||కలువరి||

# 102. నీ ముఖము మనోహరము

ప|| నీ ముఖము మనోహరము - నీ స్వరము మాధుర్యము
నీ పాదాలు అపరంజి మయము
యేసయ్యా నా ప్రాణ ప్రియుడా
మనగలనా నిను వీడి క్షణమైన

చ|| నీవే నాతోడువై నీవే నాజీవమై
నా హృధిలోన నిలిచిన జ్ఞాపికవై
అణువణువున నీ కృప నిక్షిప్తమై
నను ఎన్నడు వీడని అనుబంధమై ||యేసయ్యా||

చ|| నీవే నా శైలమై నీవే నాశృంగమై
నా విజయానికే నీవు భుజబలమై
అనుక్షణమున శత్రువుకు ప్రత్యక్షమై
నను వేనుదీయనీయక వెన్ను తట్టినావు ||యేసయ్యా||

చ|| నీవే వెలుగువై నీవే ఆలయమై
నా నిత్యత్వమునకు ఆద్యంతమై
అమరలోకాన శుద్ధులతో పరిచయమై
నను మైమరచి నేనేమి చేసెదనో ||యేసయ్యా||

# 103. నా జీవిత భాగ

ప|| నా జీవిత భాగస్వామివి నీవు
నా ప్రాణముతో పెనవేసుకున్నావు నీవు
నాకే సమృద్ధిగా నీ కృపను పంచావు
నా యేసురాజ - కృపాసాగరా - అనంత స్తోత్రార్హుడా

చ|| నీ దయగల కనుసైగలే ధైర్యపరచినవి
నీ అడుగుజాడలె నాకు త్రోవను చూపినవి
నీ రాజ్య పౌరునిగా నన్ను మార్చితివి
నీ సైన్యములో నన్ను చేర్చితివి ||నా జీవిత||

చ|| నీ దయగల మాటలే చేరదీసినవి
నీతి నియమాలలో నన్ను నడిపించు చున్నవి
నీ కృపనే ధ్వజముగ నాపైన నిల్పితివి
నీ విందు శాలకు నను చేర్చితివి ||నా జీవిత||

చ|| నీ దయగల తలంపులే రూపు నిచ్చినవి
నీదు హస్తములే నన్ను నిర్మించుచున్నవి
నీ చిత్తమే నాలో నెరవేర్చుచున్నావు
నీ అంతఃపురములో నను చేర్చుదువు ||నా జీవిత||

# 104. నా యేసయ్యా నా స్తుతి

ప|| నా యేసయ్యా నా స్తుతి యాగము
నైవేద్యములై దూపమువోలె
నీ సన్నిధానము చేరును నిత్యము
చేతువు నాకు సహాయము వెనువెంటనే - వెనువెంటనే

చ|| ఆత్మతోను మనస్సుతోను
నేను చేయు విన్నపములు
ఆలకించి తండ్రి సన్నిధిలో నాకై
విజ్ఞాపన చేయుచున్నావా ||నా యేసయ్యా||

చ|| ప్రార్ధన చేసి యాచించగానే
నీ బాహుబలము చూపించినావు
మరణపు ముల్లును విరచితివా నాకై
మరణ భయము తొలగించితివా ||నా యేసయ్యా||

చ|| మెలకువ కలిగి ప్రార్ధన చేసిన
శోధనలన్నియు తప్పించెదవు
నీ ప్రత్యక్షత నే చూచుటకే నాకై
రారాజుగా దిగి వచ్చెదవు ||నా యేసయ్యా||

# 105. దేవా నీ కృప

ప|| దేవా! నీ కృప నిరంతరం - మారనిదెపుడు నా ప్రభువా
నిత్య జీవము గలది ప్రియ ప్రభువా

చ|| పాపినగు నన్ను ఓ ప్రభువా - పరిశుద్ధ పరచెను నీ కృపయే
పరమ స్వాస్థ్యము నొందుటకు - ప్రేమతో నన్ను పిలచితివే
||దేవా||

చ|| రక్షణ భాగ్యము పొందుటకు - రక్షక యేసు నీ కృపయే
నిత్యము నీతో నుండుటకు - నిత్య జీవము నిచ్చితివే
||దేవా||

చ|| విశ్వాస జీవితం చేయుటకు - విజయము నిచ్చెను నీ కృపయే
శోధన బాధలు అన్నిటిలో - శక్తినొసంగి నడిపితివే
||దేవా||

చ|| కృపలో నడుపుము ఓ దేవా - క్రుపలో నింపుము నా ప్రభువా
నిత్యము కృపలో నన్ను నడిపి - నిన్నెదుర్కొనుటకు శక్తి నిమ్ము
||దేవా||

# 106. సరిరారేవ్వరు

ప|| సరిరారెవ్వరు నా ప్రియుడైన యేసయ్యకు
సర్వము నెరిగిన సర్వేశ్వరునికి
సరిహద్దులు లేని పరిశుద్ధునికి

చ|| నమ్మదగిన వాడే నలుదిశల నెమ్మది కలుగజేయువాడే
నాజీరువ్రతము జీవితమంతా అనుసరించినాడే
నాకై నిలువెల్ల సిలువలో నలిగి కరిగినాడే ||సరి||

చ|| ఆరోగ్య ప్రదాతయే సంపూర్ణ స్వస్థత అనుగ్రహించు వాడే
ఆశ్చర్య క్రియలు జీవితమంతా చేయుచు తిరిగినాడే
నాకై కొరడాల దెబ్బలను అనుభవించినాడే ||సరి||

చ|| పునరుత్థానుడే జయశీలి మృతిని జయించి లేచినాడే
శ్రేష్టమైన పునరుత్థాన బలము యిచ్చినాడే
నాకై అతి త్వరలో మహిమతో రానై యున్నవాడే ||సరి||

## 107. యూదా స్తుతి

ప|| యూదా స్తుతిగోత్రపు సింహమా
యేసయ్యా నా ఆత్మీయ ప్రగతి నీ స్వాధీనమా
నీవే కదా నా ఆరాధన
ఆరాధనా స్తుతి ఆరాధన - ఆరాధనా స్తుతి ఆరాధనా

చ|| నీ ప్రజల నెమ్మదికై రాజాజ్ఞ మార్చింది నీవేనని
అహమును అణచి అధికారులను అధమున జేసిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది?
||యూదా||

చ|| నీ నీతి కిరణాలకై నా దిక్కు దెసలన్నీ నీవేనని
అనతి కాలాన ప్రథమ ఫలముగా పక్వపరచిన నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది?
||యూదా||

చ|| నీ వారసత్వముకై నా జయము కోరింది నీవేనని
అత్యున్నతమైన సింహాసనమును నాకిచ్చుటలో నీకు
అసాధ్యమైనది ఏమున్నది - అసాధ్యమైనది ఏమున్నది?
||యూదా||

# 108. భూమ్యాకాశములు

ప|| భూమ్యాకాశములు సృజించిన యేసయ్యా నీకే స్తోత్రం
నీ ఆశ్చర్యమైన క్రియలు - నేనెలా మరచిపోదును
హల్లెలూయ లూయ లూయ హల్లెలూయ

చ|| బానిసత్వము నుండి - శ్రమల బారినుండి - విడిపించావు నన్ను
దీనదశలో నేనుండగా - నను విడువనైతివి ||భూమ్యా||

చ|| జీవాహారమై - నీదువాక్యము - పోషించెను నన్ను
ఆకలితో అల్లాడగా - నను తృప్తి పరచితివి ||భూమ్యా||

చ|| భుజంగములను - అణచివేసి - కాచినావు నన్ను
ఆపదలో చిక్కుకొనగా - నను లేవనెత్తితివి ||భూమ్యా||

చ|| నూతన యెరూషలెం - నిత్యనివాసమని - తెలియజేసితివి
నిట్టూర్పులలో వుండగా - నను ఉజ్జీవపరచితివి ||భూమ్యా||

# 109. నజరేయుడా

ప|| నజరేయుడా - నా యేసయ్యా - ఎన్ని యుగాలకైనా
ఆరాధ్య దైవము నీవేనని - గళమెత్తి నీ కీర్తి నే చాటెద

చ|| ఆకాశ గగనాలను - నీ జేనతో కొలిచితివి
శూన్యములో ఈ భూమిని - వ్రేలాడదీసిన నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ||నజ||

చ|| అగాధ సముద్రాలకు - నీవే ఎల్లలు వేసితివి
జలములలోబడి నీ వెళ్ళినా - నన్నేమి చేయవు నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ||నజ||

చ|| సీయోను శిఖరాగ్రము - నీ సింహాసనమాయెనా
సీయోనులో నిన్ను చూడాలని - ఆశతో ఉన్నాను నా యేసయ్యా
నీకే వందనం - నీకే వందనం ||నజ||

# 110. నే నెందుకని

ప|| నే నెందుకని - నీ సొత్తుగా మారితిని?
యేసయ్యా నీ రక్తముచే - కడగబడినందున
నీ అనాది ప్రణాళికలో - హర్షించెను నా హృదయ సీమ

చ|| నీ పరిచర్యను తుదముట్టించుటే - నా నియమమాయనే
నీ సన్నిధిలో నీ పొందుకోరి - నీ స్నేహితుడనైతిని
అహా! నా ధన్యత, ఓహో! నా భాగ్యము - ఏమని వర్ణింతును
||నేనె||

చ|| నీ శ్రమలలో పాలొందుటయే - నా దర్శనమాయెనే
నా తనువందున - శ్రమలు సహించి - నీ వారసుడనైతినే
అహా! నా ధన్యత, ఓహో! నా భాగ్యము - ఏమని వర్ణింతును
||నేనె||

చ|| నీలో నేనుండుటే - నాలో నీవుండుటే - నా ఆత్మీయ అనుభవమే
పరిశుద్ధాత్ముని అభిషేకముతో - నే పరిపూర్ణత చెందెద
అహా! నా ధన్యత, ఓహో! నా భాగ్యము - ఏమని వర్ణింతును
||నేనె||

## 111. యేసయ్యా నా హృదయాభి

ప|| యేసయ్యా నా హృదయాభిలాష నీవేనయ్యా
మెస్సయా నా తీయని తలంపు నీవేనయ్యా

చ|| పగలు మేఘ స్తంభమై రాత్రి అగ్ని స్తంభమై
నా పితరులను ఆవరించి ఆదరించిన మహనీయుడవు
పూజనీయుడా నీతిసూర్యుడా
నిత్యము నా కనుల మెదలుచున్నవాడా

||యేసయ్యా||

చ|| ఆత్మీయ పోరాటాలలో శత్రువుతంత్రాలన్నిటిలో
మెలకువ కలిగి ఎదిరించుటకు శక్తితో నింపిన షాలేమురాజా
విజయశీలుడా పరిశుద్ధాత్ముడా
నిత్యము నాలోనే నిలచియున్నవాడా

||యేసయ్యా||

# 112. రాజ జగమెరిగిన

ప|| రాజ - జగమెరిగిన నా యేసురాజా
రాగాలలో అనురాగాలు కురిపించిన
మన బంధము - అనుబంధము
విడదీయగలరా - ఎవరైనను - మరి ఏదైనను?

చ|| దీన స్థితియందున - సంపన్న స్థితియందున
నడచినను - ఎగిరినను - సంతృప్తి కలిగి యుందునే
నిత్యము ఆరాధనకు - నా ఆధారమా
స్తోత్రబలులు నీకే - అర్పించెద యేసయ్యా ||రాజ||

చ|| బలహీనతలయందున - అవమానములయందున
పడినను - కృంగినను - నీ కృపకలిగి యుందునే
నిత్యము ఆరాధనకు - నా ఆధారమా
స్తోత్రబలులు నీకే - అర్పించెద యేసయ్యా ||రాజ||

చ|| సీయోను షాలేము - మన నిత్య నివాసము
చేరుటయే నా ధ్యానము - ఈ ఆశ కలిగి యుందునే
నిత్యము ఆరాధనకు - నా ఆధారమా
స్తోత్రబలులు నీకే - అర్పించెద యేసయ్యా ||రాజ||

# 113. వర్ధిల్లెదము

ప|| వర్ధిల్లెదము - మన దేవుని మందిరమందున నాటబడినవారమై
నీతిమంతులమై - మొవ్వ వేయుదుము
యేసు రక్తములోనే - జయము మనకు జయమే
స్తుతి స్తోత్రములోనే - జయము మనకు జయమే

చ|| యెహోవా మందిర ఆవరణములో - ఎన్నెన్నో మేళ్ళు కలవు
ఆయన సన్నిధిలోనే నిలిచి - అనుభవింతుము ప్రతి మేలును
||వర్ధి||

చ|| యేసయ్య సిలువ బలియాగములో - అత్యున్నత ప్రేమ కలదు
ఆయన సముఖములోనే నిలిచి - పొందెదము శాశ్వత కృపను
||వర్ధి||

చ|| పరిశుద్ధాత్ముని అభిషేకములో - ఎంతో ఆదరణ కలదు
ఆయన మహిమైశ్వర్యము మన
దుఃఖము సంతోషముగా మార్చును ||వర్ధి||

# 114. నమ్మి నమ్మి

ప|| నమ్మి నమ్మి - మనుషులను నీవు నమ్మి నమ్మి
పలుమార్లు మోసపోయావు
ఇలా ఎంతకాలము - నీవు సాగిపోదువు

చ|| రాజులను నమ్మి - బహుమతిని ప్రేమించిన
బిలాము ఏమాయెను? దైవ దర్శనం కోల్పోయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
ఉన్నత బహుమానము నీకు నిశ్చయమే ||నమ్మి||

చ|| ఐశ్వర్యము నమ్మి - వెండి బంగారము ఆశించిన
ఆకాను ఏమాయెను? అగ్నికి ఆహుతియాయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
మహిమైశ్వర్యము నీకు నిశ్చయమే ||నమ్మి||

చ|| సుఖ భోగము నమ్మి - ధనాపేక్షతో పరుగెత్తిన
గెహజీ ఏమాయెను? - రోగమును సంపాదించెను
నా యేసయ్యను నమ్మిన యెడల
శాశ్వతమైన ఘనత నీకు నిశ్చయమే ||నమ్మి||

## 115. నిరంతరం

ప|| నిరంతరం నీతోనే జీవించాలని
ఆశ నన్నిల బ్రతికించుచున్నది
నా ప్రాణేశ్వరా - యేసయ్యా
నా సర్వస్వమా - యేసయ్యా

చ|| చీకటిలో నేనున్నప్పుడు - నీవెలుగు నాపై ఉదయించెను
నీలోనే నేను వెలగాలని - నీ మహిమ నాలో నిలవాలని
పరిశుద్ధాత్మ అభిషేకముతో - నన్ను నింపుచున్నావు - నీ రాకడకై
||నిరంతరం||

చ|| నీ రూపము నేను కోల్పోయినా - నీ రక్తముతో కడిగితివి
నీతోనే నేను నడవాలని - నీ వలెనే నేను మారాలని
పరిశుద్ధాత్మ వరములతో - అలంకరించుచున్నావు - నీ రాకడకై
||నిరంతరం||

చ|| తొలకరి వర్షపు జల్లులలో - నీ పాలములోనే నాటితివి
నీలోనే చిగిరించాలని - నీలోనే పుష్పించాలని
పరిశుద్ధాత్మ వర్షముతో - సిద్ధపరచుచున్నావు - నీ రాకడకై
||నిరంతరం||

# 116. నా హృదయాన

ప|| నా హృదయాన కొలువైన - యేసయ్యా
నా అణువణువు నిన్నే - ప్రస్తుతించెనే కీర్తనీయుడా
నా హృదయార్పణలో - ప్రణమిల్లెదనే
నీ సన్నిధిలో పూజార్హుడా

చ|| అగ్ని ఎడంతలై - మండుచుండినను
అగ్ని జ్వాలలు తాకలేదులే - నీ ప్రియుల దేహాలను
అగ్ని బలము చల్లారెనే - శత్రు సమూహము అల్లాడెనే
నేను నీ స్వాస్థ్యమే - నీవు నా సొంతమే
నా స్తోత్రబలులన్ని నీకేనయ్యా ||నా హృదయాన||

చ|| అంతా వ్యర్ధమని వ్యర్దులైరెందరో
నా గురి నీపై నిల్పినందుకే - నా పరుగు సార్ధకమాయనే
నీయందు పడిన ప్రయాసము - శాశ్వత కృపగా నాయందు నిలిచెనే
నీపై విశ్వాసమే - నన్ను బలపరచెనే
నా స్వరమెత్తి నిన్నే కీర్తింతును ||నా హృదయాన||

చ|| విత్తినది ఒకరు - నీరు పోసింది వేరొకరు
ఎరువు వేసింది ఎవ్వరైనను - వృద్ధి చేసింది నీవే కదా
సంఘ క్షేమాభివృద్ధికే - పరిచర్య ధర్మము నియమించినావే
నీ ఉపదేశమే నన్ను స్థిరపరచెనే
నా సర్వము నీకే అర్పింతును ||నా హృదయాన||

# 117. సీయోనులో స్థిరమైన

ప|| సీయోనులో స్తిరమైన పునాది నీవు
నీ మీదే నా జీవితము అమర్చుచున్నావు

చ|| సూర్యుడు లేని - చంద్రుడు లేని
చీకటి రాత్రులు - లేనే లేని
ఆ దివ్య నగరిలో కాంతులను - విరజిమ్మెదవా నా యేసయ్యా
||సీయోనులో||

చ|| కడలిలేని - కడగండ్లులేని
కల్లోల స్థితిగతులు - దరికే రాని
సువర్ణ వీధులలో - నడిపించెదవా - నా యేసయ్యా
||సీయోనులో||

చ|| కలతలు లేని - కన్నీరు లేని
ఆకలి దప్పులు - అసలే లేని
నీ శాశ్వత రాజ్యముకై - సమకూర్చుచున్నావా - నా యేసయ్యా
||సీయోనులో||

చ|| సంఘ ప్రతిరూపము - పరమ యెరూషలేము
సౌందర్య సీయోనులో - నీ మనోహరమైన ముఖము దర్శింతును
నీతోనే నా నివాసము - నిత్యము ఆనందమే
||సీయోనులో||

## 118. అత్యున్నత సింహాసనం

ప|| అత్యున్నత సింహాసనముపై ఆసీనుడా
దేవదూతలు ఆరాధించు పరిశుద్ధుడా
యేసయ్యా నా నిలువెల్ల నిండియున్నావు
నా మనసార నీ సన్నిధిలో సాగిలపడి నమస్కారము చేసెద

చ|| ప్రతి వసంతము నీ దయా కిరీటమే
ప్రకృతి కళలన్నియు నీ మహిమను వివరించునే
ప్రభువా నిన్నే ఆరాధించెద - కృతజ్ఞాతార్పణలతో ||అత్యున్నత||

చ|| పరిమళించునే నా సాక్ష్య జీవితమే
పరిశుద్ధాత్ముడు నన్ను నడిపించుచున్నందునే
పరిశుద్ధాత్మలో ఆనందిచెద - హర్ష ధ్వనులతో ||అత్యున్నత||

చ|| పక్షి రాజువై నీ రెక్కలపై మోసితివే
నీవే నా తండ్రివై నా భాద్యతలు భరించితివే
యెహోవా నిన్నే మహిమపరచెద - స్తుతి గీతాలతో ||అత్యున్నత||

# 119. జుంటి తేనే

ప|| జుంటి తేనే ధారలకన్న యేసునామమే మధురం
యేసయ్య సన్నిధి నే మరువ జాలను
జీవిత కాలమంతా ఆనందించెద - యేసయ్యనే ఆరాధించెద

చ|| యేసయ్య నామమే బహు పూజనీయము
నాపై దృష్టి నిలిపి సంతుష్టిగ నను ఉంచి
నన్నెంతగానో దీవించి - జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసెనే
||జుంటి||

చ|| యేసయ్య నామమే బలమైన దుర్గము
నాతోడై నిలిచి క్షేమముగా నను దాచి
నన్నెంతగానో కరుణించి - పవిత్ర లేఖనాలతో ఉత్తేజింపజేసెనే
||జుంటి||

చ|| యేసయ్య నామమే పరిమళతైలము
నాలో నివసించే సువాసనగ నను మార్చి
నన్నెంతగానో ప్రేమించి - విజయోత్సవాలతో ఊరేగింపజేసెనే
||జుంటి||

# 120. నేను యేసును చూచే

ప|| నేను యేసును చూచే సమయం - బహు సమీపమాయనే
శుభప్రదమైన యీ నిరీక్షణతో - శృతి చేయబడెనే నా జీవితం

చ|| అక్షయ శరీరముతో - ఆకాశ గగనమున
ఆనందభరితనై - ప్రియయేసు సరసనే పరవసించెదను
||నేను||

చ|| రారాజు నా యేసుతో వెయ్యేండ్లు పాలింతును
గొర్రెపిల్ల సింహము ఒక చోటనే కలిసి విశ్రమించును
||నేను||

చ|| అక్షయ కిరీటముతో అలంకరించబడి
నూతన షాలేములో నా ప్రభు యేసుతో ప్రజ్వరిల్లెదను
||నేను||

## 121. నా ప్రాణమా నాలో

చ|| నా ప్రాణమా నాలో నీవు - ఎందుకిలా కృంగియున్నావు?
దేవునివలన ఎన్నోమేళ్ళను అనుభవించితివే
స్వల్పకాల శ్రమలను నీవు అనుభవించలేవా?

ప|| ఎందుకిలా జరిగిందనీ - యేసయ్యను అడిగే అర్హత నీకు లేనేలేదని
సహించి స్తుతించే - కృప నీకుంటే చాలునులే

చ|| నా హృదయమా ఇంకెంత కాలము - ఇంతక నీవు కలవరపడుదువు
దేవుని ద్వారా ఎన్నో ఉపకారములు పొందియుంటివే
అల్పకాల శోధనలను నీవు ఎదిరించి జయించలేవా?
||ఎందుకిలా||

చ|| నా అంతరంగమా నీలో నీవు - జరిగినవన్నీ గుర్తు చేసుకొనుమా
దేవుడు చేసిన ఆశ్చర్యక్రియలు మరచిపోకుమా
బ్రదుకు దినములన్నియు నీవు - ఉత్సాహగానము చేయుమా
||ఎందుకిలా||

# 122. ఆనందమే పరమానందమే

ప|| ఆనందమే - పరమానందమే
ఆశ్రయపురమైన - యేసయ్యా నీలో
ఆపత్కాలములన్నిటిలో
ఆదరించిన - అక్షయుడా నీకే స్తోత్రము

చ|| పచ్చికగల చోట్ల పరుండ జేసితివే
జీవజలములు త్రాగనిచ్చితివే
నా ప్రాణమునకు సేదదీర్చితివే
నీతియు శాంతియు నాకిచ్చితివే ||ఆనందమే||

చ|| గాఢాంధకారపు లోయలలో నేను
సంచరించిన దేనికి భయపడను
నీ దుడ్డుకర్రయు నీ దండమును
అనుదినం అనుక్షణం కాపాడునే ||ఆనందమే||

చ|| నా శత్రువుల యెదుటే నీవు
నాకు విందును సిద్ధము చేసావు
నీతో నేను నీ మందిరములో
నివాసము చేసెద చిరకాలము ||ఆనందమే||

# 123. మనసెరిగిన

ప|| మనసెరిగిన యేసయ్యా - మదిలోన జతగా నిలిచావు
హృదయాన నీ ఆజ్ఞలు వ్రాసి - నీ పత్రికనుగా మార్చావు

చ|| నిర్జీవ క్రియలను విడిచి - పరిపూర్ణ పరిశుద్ధతకై
సాగిపోదును నేను - ఆగిపోలేనుగా
సాహసక్రియలు చేయు - నీ హస్తముతో
నన్ను పట్టుకొంటివే - విడువలేవు ఎన్నడు ||మన||

చ|| వెనుకున్న వాటిని మరిచి - నీ తోడు నేను కోరి
ఆత్మీయ యాత్రలో నేను - సొమ్మసిల్లి పోనుగా
ఆశ్చర్యక్రియలు చేయు దక్షిణ హస్తముతో
నన్ను ఆదుకొంటివే - ఎదబాయవు ఎన్నడు ||మన||

చ|| మర్త్యమైన దేహము వదిలి - అమర్త్యతను పొందుటకై
ప్రభుబల్లారాధనకు - దూరము కాలేనుగా
నేలమంటితో నన్ను రూపించిన హస్తములే
నన్ను కౌగిలించెనే - వదలేవు ఎన్నడు ||మన||

## 124. విశ్వాసము లేకుండా

ప|| విశ్వాసము లేకుండా దేవునికి
ఇష్టులైయుండుట అసాధ్యము
విశ్వాసము ద్వారా మన పితరులెందరో
రాజ్యాల్ని జయించినారు ........

చ|| హనోకు తన మరణము చూడకుండ
పరమునకు ఎత్తబడి పోయెనుగా
ఎత్తబడక మునుపే దేవునికి
ఇష్టుడైయుండినట్లు సాక్ష్యమొందెను ||విశ్వా||

చ|| నోవహు దైవభయము గలవాడై
దేవునిచే హెచ్చరించబడిన వాడై
ఇంటివారి రక్షణకై ఓడను కట్టి
నీతికే వారసుడని సాక్ష్యమొందెను ||విశ్వా||

చ|| మోషే దేవుని బహుమానము కొరకై
ఐగుప్తు సుఖభోగాలను ద్వేషించి
శ్రమలనుభవించుటయే భాగ్యమని
స్థిరబుద్ధి గలవాడై సాక్ష్యమొందెను ||విశ్వా||

చ|| వీరందరు సాక్ష్యము పొందియున్నను
మనము లేకుండా సంపూర్ణులు కారు
అతి పరిశుద్ధమైన విశ్వాసముతో
మరి శ్రేష్టమైన సీయోనుకే సిద్ధపడెదము ||విశ్వా||

## 125. నా గీతారాధనలో

ప|| నా గీతారాధనలో - యేసయ్యా నీ కృప ఆధారమే
నా ఆవేదనలలో - జనించెనే నీ కృపాదరణ

చ|| నీ కృప నాలో వ్యర్ధము కాలేదు - నీ కృపా వాక్యమే
చెడైన వేరు ఏదైనా నాలో మొలవనివ్వలేదులే
నీ కృప నాలో అత్యున్నతమై నీతో నన్ను అంటుకట్టెనే
||నా గీతా||

చ|| చేనిలోని పైరు చేతికిరాకున్నా - ఫలములన్ని రాలిపోయినా
సిరిసంపదలన్నీ దూరమైపోయినా - నేను చలించనులే
నిశ్చలమైన రాజ్యముకొరకే - ఎల్లవేళల నిన్నె ఆరాధింతునే
||నా గీతా||

చ|| ఆత్మాభిషేకం - నీ ప్రేమ నాలో నిండుగా కుమ్మరించెనే
ఆత్మఫలములెన్నో మెండుగా నాలో ఫలింపజేసెనే
ఆత్మతో సత్యముతో ఆరాధించుచు - నే వేచియుందునే నీ రాకదకై
||నా గీతా||

# 126. నిత్యాశ్రయ దుర్గమైన

ప|| నిత్యాశ్రయదుర్గమైన యేసయ్యా
తరతరములలో నీవు మాకు చేయనివేమున్నవి
ప్రణమిల్లెదను - ప్రణుతించెదను - పరవశించెద - నీలోనే

చ|| నా నీతి సూర్యుడా - నీ నీతికిరణాలు
నీ మార్గములలో - నన్ను నడిపించెనే
నా నిత్య రక్షణకు - కారణజన్ముడా
నీకే సాక్షిగా - తెజరిల్లెదనయ్యా ||నిత్యా||

చ|| నా అభిషిక్తుడా - నీ కృపావరములు
సర్వోత్తమమైన మార్గము చూపెనే
మర్మములన్నియు బయలుపరచువాడా
అనుభవజ్ఞానముతో - నేనడచెదనయ్యా ||నిత్యా||

# 127. ప్రవహించుచున్నది

ప|| ప్రవహించుచున్నది - ప్రభు యేసురక్తము
పాపములన్నియు - కడుగుచున్నది
పరమ తండ్రితో- సమాధానము కలిగించుచున్నది

చ|| దుర్నీతి నుండి విడుదల చేసి
నీతిమార్గమున నను నడిపించును
యేసురక్తము క్రయధనమగును
నీవు ఆయన స్వాస్థ్యమౌదువు ||ప్రవ||

చ|| దురభిమానాలు దూరము చేసి
యధార్ధ జీవితం నీకనుగ్రహించును
యేసురక్తము నిర్దోషమైనది
నీవు ఆయన ఎదుటే నిలిచెదవు ||ప్రవ||

చ|| జీవజలముల నది తీరమున
సకల ప్రాణులు బ్రతుకుచున్నవి
యేసురక్తము జీవింపజేయును
నీవు ఆయన వారసత్వము పొందెదవు ||ప్రవ||

# 128. నా యేసయ్యా నీ దివ్య

ప|| నా యేసయ్యా - నీ దివ్య ప్రేమలో
నా జీవితం - పరిమళించెనే

చ|| ఒంటరి గువ్వనై - విలపించు సమయాన
ఒదార్చువారే - కానరారైరి
ఔరా! నీ చాటు నన్ను దాచినందున - నీకే నా స్తోత్రార్పణలు
||నా యేసయ్యా||

చ|| పూర్ణమనస్సుతో - పరిపూర్ణాత్మతో
పూర్ణ బలముతో - ఆరాధించెద
నూతన సృష్టిగా - నన్ను మార్చినందున - నీకే నా స్తోత్రార్పణలు
||నా యేసయ్యా||

చ|| జయించిన నీవు - నా పక్షమైయుండగా
జయమిచ్చు నీవు - నన్ను నడుపుచుండగా
జయమే నా ఆశ - అదియే నీ కాంక్ష - నీకే నా స్తోత్రార్పణలు
||నా యేసయ్యా||

# 129. నిన్న నేడు

ప|| నిన్న నేడు నిరంతరం మారనే మారవు
నా జ్ఞాపకాలలో చెరగనివాడవు
నీవే నీవే నమ్మదగిన దేవుడవు
నీవు నా పక్షమై నిలిచేయున్నావు

చ|| యేసయ్యా నీ ప్రత్యక్షతలో
బయలుపడెనే శాశ్వతకృప నాకై
విడువదే నన్నెల్లప్పుడు - కృప
విజయపథమున నడిపించెనే - కృప
విస్తరించెనే నిన్ను స్తుతించినపుడు ||నిన్న||

చ|| యేసయ్యా నీ కృపాతిశయము
ఆదరించెనే శాశ్వతజీవముకై
మరువదే నన్నెల్లప్పుడు - కృప
మాణిక్య మణులను మరిపించెనే - కృప
మైమరచితినే - నీ కృప తలంచినపుడు ||నిన్న||

చ|| యేసయ్యా నీ మహిమైశ్వర్యము
చూపెనే నీ దీర్ఘశాంతము నాపై
ఆదుకొనె నన్నెల్లప్పుడు - కృప
శాంతి సమరము చేసెనే - కృప
మహిమోన్నతము పొందితి ప్రశాంతతలోనే ||నిన్న||

# 130. నీవుగాక

ప|| నీవు గాక ఎవరున్నారు నాకు ఇలలో యేసయ్యా
నీవే మార్గము సత్యము నీవే నిత్యజీవము నీవే గదయ్యా

చ|| ఘోరపాపముతో నిండిన నా హృదిని
మార్చితివే నీదరి చేర్చితివే
హత్తుకొని ఎత్తుకొని
తల్లివలె నన్ను ఆదరించితివే ||నీవు||

చ|| అడుగులు తడబడిన - నా బ్రతుకు బాటలో
వేదకితివే నా వైపు తిరిగితివే
స్థిరపరచి - బలపరచి
తండ్రివలె నాకు ధైర్యమిచ్చితివే ||నీవు||

# 131. ఎవరు సమీపించలేని

ప|| ఎవరు సమీపించలేని - తేజస్సులో - నివసించు నా యేసయ్యా
నీ మహిమను ధరించిన పరిశుద్ధులు - నా కంటబడగానే
ఏమౌదునో నేనేమౌదునో

చ|| ఇహలోక బంధాలు మరచి - నీ యెదుటే నేను నిలిచి
నీవిచ్చు బహుమతులు నే స్వీకరించి
నిత్యానందముతో పరవశించు వేళ
ఏమౌదునో నేనేమౌదునో ||ఎవరు||

చ|| పరలోక మహిమను తలచి - నీపాద పద్మములపై ఒరిగి
పరలోక సైన్య సమూహాలతో కలిసి
నిత్యారాధన నే చేయు ప్రశాంత వేళ
ఏమౌదునో నేనేమౌదునో ||ఎవరు||

చ|| జయించిన వారితో కలిసి - నీ సింహాసనము నే చేరగా
ఎవరికి తెలియని ఓ క్రొత్త పేరుతో
నిత్య మహిమలో నన్ను పిలచే ఆ శుభ వేళ
ఏమౌదునో నేనేమౌదునో ||ఎవరు||

# 132. పరుగెత్తెదా

ప|| పరుగెత్తెదా - పరుగెత్తెదా - పిలుపుకు తగిన బహుమతికై
ప్రభు యేసుని ఆజ్ఞల మార్గములో - గురియొద్దకే నేను పరుగెత్తెదా

చ|| దైవ భయము కలిగి - శరీరేచ్ఛలను విడిచి
అక్షయ కిరీటము కొరకే - ఆశతో పరుగెత్తెదా
||పరు||

చ|| ఆత్మాభిషేకము కలిగి - ఆత్మల భారముతో
అతిశయ కిరీటము కొరకే - అలయక పరుగెత్తెదా
||పరు||

చ|| యేసువైపు చూచుచు - విశ్వాసము కాపాడుకొనుచు
వాడబారని కిరీటముకే - వాంఛతో పరుగెత్తెదా
||పరు||

## 133. ఉత్సాహగానము

ప|| ఉత్సాహగానము చేసెదము
ఘనపరచెదము మన యేసయ్య నామమును
హల్లెలూయ యెహోవా రఫా - హల్లెలూయ యెహోవా షమ్మా
హల్లెలూయ యెహోవా యీరే - హల్లెలూయ యెహోవా షాలోమ్

చ|| అమూల్యములైన వాగ్దానములు
అత్యధికములై ఉన్నవి
వాటిని మనము నమ్మిన యెడల
దేవుని మహిమను అనుభవించెదము ||ఉత్సాహ||

చ|| ఆత్మీయ ఆరాధనలు జరుగుచున్నవి
ఇవన్ని వాగ్ధాన ఫలములేగా
ఆత్మాభిషేకము సమృద్ధిగా పొంది
ఆత్మీయ వరములు అనిభవించెదము ||ఉత్సాహ||

చ|| వాగ్ధాన దేశము పితరులకిచ్చిన
నమ్మదగిన దేవుడాయన
జయించినవారమై అర్హత పొంది
నూతన యేరూషలెం అనుభవించెదము ||ఉత్సాహ||

## 134. ఎన్నెన్నో మేళ్లను

ప|| ఎన్నెన్నో మేళ్లను అనుభవించిన నేను
ఏమని ఎన్నని వివరించగలను
యుగయుగాలలో ఎన్నెన్నో - అనుభవించవలసిన నేను
ఆపారత్వము కొరకే పోరాడుచున్నాను

చ|| స్వార్థప్రియులు కానరాని - వెయ్యేండ్ల పాలనలో
స్వస్థబుద్ధి గలవారే - నివసించే రాజ్యమది
స్థాపించునే అతిత్వరలో - నా యేసు ఆ రాజ్యమును
చిత్తశుద్ధి గలవారే - పరిపాలించే రాజ్యమది
||ఎన్నెన్నో||

చ|| భూనివాసులందరిలో - గొర్రెపిల్ల రక్తముతో
కొనబడినవారున్న - పరిశుద్ధుల రాజ్యమది
క్రీస్తుయేసు మూలరాయియై - అమూల్యమైన రాళ్ళమై
ఆయనపై అమర్చబడుచు - వృద్ధినొందుచు సాగెదము
||ఎన్నెన్నో||

# 135. చూచుచున్న

ప|| చూచుచున్న దేవుడవు నీవే యేసయ్యా
చూడముచ్చటాయనే సుకుమార సుమములైన
నీ నేత్రాలంకృతము

చ|| పశ్చాతాపము కలుగునే - నీ దయగల చూపులతో
క్షమించబడుదురు ఎవరైనా - రక్తప్రోక్షణతో
ఆప్యాయతకు నోచుకొనని నను చేరదీసిన కృపాసాగరా!
||చూచు||

చ|| అగ్ని జ్వాలా మయమే నీ చూపుల వలయాలు
తప్పించుకొందురా? ఎవరైనా ఎంతటి ఘనులైనా!
అగ్ని వంటి శోధనలను తప్పించితివే దయాసాగరా!
||చూచు||

# 136. నా అర్పణలు

ప|| నా అర్పణలు నీవు పరిశుద్ధ పరచుచున్నావని
యేసయ్యా నీ పాదాల చెంత నా శిరము వంచెద
నీవే నాకని నేనే నీకని - నాకై విజ్ఞాపన చేయుచున్నావని

చ|| ఆదరణ లేని ఈ లోకములో
ఆనుకొంటినే ఎదుటే నిలచిన నీపైనే
అనురాగసీమలో అనుబంధము పెంచిన నీతో
అరణ్య వాసమే నాకు మేలాయెను ||నా అర్ప||

చ|| గమ్యమెరుగని వ్యామోహాలలో
గురి నిలిపితినే మార్గము చూపిన నీపైనే
గాలిని గద్దించి గాలి మేడలు కూల్చిన నీతో
షాలేము నీడయె నాకు మేలాయెను ||నా అర్ప||

చ|| మంద కాపరుల గుడారాలలో
మైమరచితినే మమతను చూపిన నీపైనే
మహిమాన్వితమైన నీ మందలో నను దాచిన నీతో
సీయోను ధ్యానమే నాకు మేలాయెను ||నా అర్ప||

## 137. నా జీవితాన కురిసెనే

ప|| నా జీవితాన కురిసెనే నీ కృపామృతం
నా జిహ్వకు మధురాతి మధురం నీ నామ గానామృతం
నీ కృపతోనే అనుక్షణం తృప్తి పొందెదను

చ|| నీ దయనుండి దూరము కాగా
ప్రేమతో పిలచి పలుకరించితివే
కృపయే నాకు ప్రాకారము గల - ఆశ్రయపురమాయెను
నీ కృప వీడి క్షణమైనా నేనెలా మంగలను ||నా జీవిత||

చ|| నా యేసయ్య - నీ నామమెంతో
ఘనమైనది - కొనియాడ దగినది
కృపయే నా ఆత్మీయ అక్కరలు సమృద్ధిగా తీర్చెను
నీ మహదైశ్వర్యము ఎన్నటికి తరగనిది ||నా జీవిత||

చ|| నీ సన్నిధిని నివసించు నాకు
ఏ అపాయము దరి చేరనివ్వవు
కృపయే నా అడుగులు స్థిరపరచి బండపై నిలిపెను
నీ ఔన్నత్యమును తలంచుచూ స్తుతించెదను ||నా జీవిత||

## 138. నా ప్రార్ధనలన్ని

ప|| నా ప్రార్ధనలన్ని ఆలకించినావు
నా స్తుతిహోమములన్ని - నీకే అర్పింతును
నీ సిలువ త్యాగమే నన్ను బంధించెను
నీ బానిసనై యుందును బ్రతుకు దినములన్నియు

చ|| అడిగినంత కంటే అధికముగా చేయు
ఐశ్వర్యవంతుడవు - నీవే యేసయ్యా
పరిపూర్ణమైన - నీ దైవత్వమంతా
పరిశుద్ధతకే - శుభఆనవాలు ||నా ప్రార్ధన||

చ|| ఆపత్కాలములో మొరపెట్టగానే
సమీపమైతివే నా యేసయ్యా
సమీప బంధవ్యములన్నిటికన్నా
మిన్నయైనది నీ స్నేహ బంధము ||నా ప్రార్ధన||

చ|| ఎక్కలేనంత ఎత్తైన కొండపై
ఎక్కించుము నన్ను నా యేసయ్యా
ఆశ్చర్యకరమైన నీ ఆలోచనలు
ఆత్మీయతకే స్థిర పునాదులు ||నా ప్రార్ధన||

## 139. సీయోను రారాజు

ప|| సీయోను రారాజు - తన స్వాస్త్యము కొరకై
రానై యుండగా - త్వరగా రానై యుండగా
సంపూర్ణ సిద్ధినొంద స్థిరపడెదము
సంఘ సహవాసములో - ప్రేమ సామ్రాజ్యములో

చ|| వివేచించుమా - భ్రమ పరచు ప్రతి ఆత్మను
ఏర్పరచబడినవారే - తోట్రిల్లుచున్న కాలమిదే
వీర విజయముతో - నడిపించుచున్న పరిశుద్ధాత్మునికి
విధేయులమై నిలిచియుందము ||సీయోను||

చ|| అధైర్య పడకు - వదంతులెన్నో విన్నాను
ఆత్మాభిషేకము కలిగి - కృపలో నిలిచే కాలమిదే
నిత్య మహిమకు అలంకరించు - పరిశుద్ధాత్మునిలో
నిరంతరము ఆనందిచెదము ||సీయోను||

చ|| ఆశ్చర్యపడకు - ఆకాశ శక్తులు కదలినను
దైవ కుమారులందరు ప్రత్యక్షమయ్యే కాలమిదే
ఆర్భాటముగా రారాజు యేసు దిగివచ్చే వేళ
రూపాంతరము మనము పొందెదము ||సీయోను||

## 140. నీ కృప నిత్యముండును

ప|| నీ కృప నిత్యముండును - నీ కృప నిత్యజీవము
నీ కృప వివరించ నా తరమా యేసయ్యా?
నీతిమంతుల గుడారాలలో
వినబడుచున్నది రక్షణ సంగీత సునాదము

చ|| శృతి వున్న పాటలకు విలువలు ఉన్నట్లె
కృతజ్ఞత నిచ్చావు కృపలో నిలిపావు
కృంగిన వేళలో నను లేవనెత్తిన చిరునామా నీవెగా
||నీ కృప||

చ|| ప్రతి చరణము వెంట పల్లవి ఉన్నట్లె
ప్రతి క్షణమున నీవు పలుకరించావు
ప్రతికూలమైన పరిస్థితులన్నియు కనుమరుగై పోయెనే
||నీ కృప||

చ|| అనుభవ అనురాగం కలకాలమున్నట్లె
నీ రాజ్య నియమాలలో నిలువనిచ్చావు
రాజ మార్గములో నను నడుపుచున్న రారాజువు నీవెగా
||నీ కృప||

# 141. మనసా నీ ప్రియుడు

ప|| మనసా! నీ ప్రియుడు యేసు నీ పక్షమై నిలిచెనే
మహదానందమే తనతో జీవితం
ఓ మనసా ఇది నీకు తెలుసా!

చ|| దివ్యమైన సంగతులెన్నో నీ ప్రియుడు వివరించగా
ఉత్సాహ ధ్వనులతో ఊరేగితివే
ఉరుముల ధ్వనులన్నీ క్షణికమైనవేగా
దిగులు చెందకే ఓ మనసా! ||మనసా||

చ|| ఆశ్చర్య కార్యములెన్నో నీ ప్రియుడు చేసియుండగా
సంఘము ఎదుట నీవు సాక్షివైతివే
ఇహ లోక శ్రమలన్ని స్వల్పకాలమేగా
కలవరమేలనే ఓ మనసా! ||మనసా||

చ|| నిష్కళంకురాలవు నీవని నీ ప్రియుడు నిను మెచ్చెనే
కృపాతిశయముచే నీవు ఉల్లసించితివే
దుష్టుల క్షేమము నీ కంట బడగా
మత్సరపడకే ఓ మనసా! ||మనసా||

# 142. విజయ గీతము

ప|| విజయగీతము మనసార నేను పాడెద - నా
విజయముకై ప్రాణత్యాగము చేసావు నీవు
పునరుత్థానుడా! నీవే నా ఆలాపన నీకే నా ఆరాధన ||2||

చ|| ఉన్నతమైన నీ ఉపదేశము నా నిత్య జీవముకే
పుటము వేసితివే నీ రూపము చూడ నాలో
యేసయ్యా నీ తీర్మానమే
నను నిలిపినది నీ ఉత్తమైన సంఘములో ||విజయ||

చ|| ఒకని ఆయుష్షు - ఆశీర్వాదము నీ వశమై ఉన్నవి
నీ సరిహద్దులలో నెమ్మది కలిగెను నాలో
యేసయ్యా నీ సంకల్పమే
మహిమైశ్వర్యము నీ పరిశుద్ధులలో చూపినవి ||విజయ||

చ|| నూతన యెరూషలెం సీయోను నాకై నిర్మించుచున్నావు నీవు
ఈ నిరీక్షణయే రగులు చున్నది నాలో
యేసయ్యా నీ ఆధిపత్యమే
అర్హత కలిగించే నీ ప్రసన్న వదనమును ఆరాధించ ||విజయ||

# 143. సాగిపోదును

ప|| సాగిపోదును నా విశ్వాసమునకు కర్తయైన యేసయ్యతో
సుళువుగా చిక్కులు పెట్టె పాపములను విడిచి
సాగిపోదును నా యేసయ్యతో

చ|| ఆత్మీయ బలమును పొందుకొని
లౌకిక శక్తుల నెదురింతును - ఇంకా
దేవుని శక్తి సంపన్నతతో ప్రాకారములను దాటెదను
నిశ్చయముగా శత్రుకోటలు నేను జయించెదను ||సాగి||

చ|| నూతనమైన మార్గములో
తొట్రిల్లకుండ నడిపించును - నవ
దేవుని కరుణా హస్తము నా చేయి పట్టుకొని
నిశ్చయముగా మహిమలోనికి నన్ను చేర్చునే ||సాగి||

చ|| శ్రేష్టమైన బహుమానముకై
సమర్పణ కలిగి జీవింతును - మరి
దేవుని సన్నిధి ప్రభావము నాపై ప్రసరించెను
నిశ్చయముగా మరి శ్రేష్ఠమైన సీయోనులో నిలుపును ||సాగి||

## 144. త్రియేక దేవుడైన

ప|| త్రియేక దేవుడైన యెహోవాను
కెరూబులు సెరాపులు నిత్యము ఆరాధించుదురు
పరిశుద్ధుడు అతి పరిశుద్ధుడు అని
గాన ప్రతి గానములు చేయుచూ ఉందును

చ|| నా శాపము బాపిన రక్షణతో
నా రోగాల పర్వము ముగిసెనే
వైద్య శాస్త్రములు గ్రహించలేని
ఆశ్చర్యములెన్నో చేసినావే ||త్రియేక||

చ|| నా నిర్జీవ క్రియలను రూపు మాపిన
పరిశుద్ధాత్మలో ఫలించెదనే
మేఘ మదనములు చేయలేని
దీవెన వర్షము కురిపించినావే ||త్రియేక||

చ|| నా స్థితిని మార్చిన స్తుతులతో
నా హృదయము పొంగిపొర్లెనే
జలాశయములు భరించలేని
జలప్రళయములను స్తుతి ఆపెనే ||త్రియేక||

## 145. ఆశ్రయదుర్గము నీవని

ప|| ఆశ్రయ దుర్గము నీవని
రక్షణ శృంగము నీవేనని ||2||
నా దాగు చోటు నీవేనని
నా సమస్తమును నీవు నీవేనని ||2||

చ|| నా మార్గములన్నిటిలో చీకటి అలముకొననివ్వక
నీ వెలుగుతో కప్పినావు - నీ తేజస్సుతో నింపినావు
మరణాంధకారములో బంధించబడిన నీ జనులను
మహిమను ప్రసరింపజేసి స్నేహితులుగానే మలుచుకొన్నావు
||ఆశ్రయ||

చ|| నీ ప్రభావ మహిమలను నిత్యము ప్రకటించగా
నీ ఆత్మతో నింపినావు - నా ఆత్మకు తృప్తినిచ్చావు
కరువు కోరలలో నలుగుచూ వున్న నీ ప్రజలకు
ఆకాశ వాకిళ్ళు తెరచి సంవృద్ధిగానే సంపదలిచ్చావు ||ఆశ్రయ||

చ|| నా విశ్వాస ఓడను బద్దలు కానివ్వక
నీ చేతిలో నిలిపినావు - నీ కౌగిలిలో దాచినావు
ప్రమాదపు అంచులలో ఊగిసలాడు నీ ప్రియులను
జ్ఞప్తికి తెచ్చుకొని సజీవులుగానే దరికి చేర్చావు ||ఆశ్రయ||

## 146. వందనాలు వందనాలు

ప|| వందనాలు - వందనాలు
వరాలు పంచే - నీ గుణ సంపన్నతకు
నీ త్యాగశీలతకు నీ వశమైతినే
అతికాంక్షనీయుడానా యేసయ్యా

చ|| ఇహలోక ధననిధులన్ని శాశ్వతముకావని ఎరిగితివే
ఆత్మీయ ఐశ్వర్యము పొందుటకొరకే
ఉపదేశ క్రమమొకటి మాకిచ్చితివే ||వందనాలు||

చ|| యజమానుడా నీ వైపు దాసుడనై నా కన్నులెత్తగా
యాజక వస్త్రములతో నను అలంకరించి
నీ ఉన్నత పులుపును స్థిరపరచితివే ||వందనాలు||

చ|| ఆధ్యంతము లేని అమరత్వమే నీ సొంతము
నీ వారసత్వపు హక్కులన్నియు
నీ ఆజ్ఞను నేరవేర్చగా దయచేసితివే ||వందనాలు||

## 147. మహోఘనుడవు

ప|| మహోఘనుడవు మహోన్నతుడవు
పరిశుద్ధస్థలములోనే నివసించువాడవు
కృపాసత్య సంపూర్ణమై - మా మధ్యలో నివసించుట న్యాయమా!
నను పరిశుద్ధపరచుటే నీ ధర్మమా!

చ|| వినయముగల వారిని తగిన సమయములో హెచ్చించువాడవని
నీవు వాడు పాత్రనై నేనుండుటకై నిలిచియుందును పవిత్రతతో
హల్లెలూయ యేసయ్యా నీకే స్తోత్రమయా ||మహో||

చ|| దీనమనస్సు గలవారికే సమృద్ధిగా కృపను దయచేయువాడవని
నీ సముఖములో సజీవసాక్షినై కాపాడుకొందును మెలకువతో
హల్లెలూయ యేసయ్యా నీకే స్తోత్రమయా ||మహో||

చ|| శోధింపబడువారికి మార్గము చూపించి - తప్పించువాడవని
నా సిలువమోయుచు నీ సిలువ నీడను విశ్రమింతును అంతము వరకు
హల్లెలూయ యేసయ్యా నీకే స్తోత్రమయా ||మహో||

## 148. అదిగదిగో

ప|| అదిగదిగో పరలోకము నుండి దిగివచ్చే వధువు సంఘము
వరుని వలె పరిపూర్ణ సౌందర్యమును ధరించుకొన్నది

చ|| అల్ఫా ఒమేగయైన - నా ప్రాణప్రియునికి
నిలువెల్ల నివేదించి - మైమరతునే
నా యేసురాజుతో - లయము కాని రాజ్యములో
ప్రవేశింతునే - పరిపూర్ణమైన పరిశుద్ధులతో ||అదిగదిగో||

చ|| కళ్యాణ రాగాలు - ఆత్మీయ క్షేమాలు
తలపోయుచూనే - పరవసింతునే
రాజాధిరాజుతో - స్వప్నాల సౌధములో
విహరింతునే - నిర్మలమైన వస్త్రధారినై ||అదిగదిగో||

చ|| జయించినవాడై - సర్వాధికారియై
సింహాసనాసీనుడై - నను చేర్చుకొనును
సీయోను రాజుతో - రాత్రిలేని రాజ్యములో
ఆరాధింతునే - వేవేల దూతల పరివారముతో ||అదిగదిగో||

# 149. లెమ్ము తెజరిల్లుము

ప|| లెమ్ము తెజరిల్లుము అని - నను ఉత్తేజపరచిన నా యేసయ్యా!
నిన్నే స్మరించుకొనుచు - నీ సాక్షిగా ప్రకాశించు
రాజాధిరాజువని ప్రభువుల ప్రభువని నిను వేనోళ్ళ ప్రకటించెద!

చ|| ఉన్నత పిలుపును నిర్లక్ష్యపరచక నీతో నడుచుటే నా భాగ్యము
శాశ్వత ప్రేమతో నను ప్రేమించి నీ కృప చూపితివి
ఇదియే భాగ్యము - ఇదియే భాగ్యము - ఇదియే నా భాగ్యము
||లెమ్ము||

చ|| శ్రమలలో నేను ఇంతవరకు నీతో నిలుచుటే నా ధన్యత
జీవకిరీటమునే పొందుటకే - నను చేరదీసితివి
ఇదియే ధన్యత - ఇదియే ధన్యత - ఇదియే నా ధన్యత
||లెమ్ము||

చ|| తేజోవాసుల స్వాస్థ్యము నేను అనుభవించుటే నా దర్శనము
తేజోమయమైన షాలేము నగరులో - నిత్యము నిను చూచి తరింతునే
ఇదియే దర్శనము - ఇదియే దర్శనము - ఇదియే నా దర్శనము
||లెమ్ము||

## 150. పాడనా!

ప|| పాడనా! మౌనముగానే స్తుతి కీర్తన
చూడనా! ఊరకనే నిలిచి - నీ పరాక్రమ కార్యములు
యేసయ్యా! నీతో సహజీవనము - నా ఆశలు తీర్చి తృప్తిపరచెనే

చ|| ప్రతి ఉదయమున నీ కృపలో నేను ఉల్లసింతునే
నీ రక్తాభిషేకము కడిగెనే - ప్రాణాత్మ శరీరమును
నా విమోచన గానము నీవే - నా రక్షణ శృంగము నీవే
||పాడనా||

చ|| దీర్ఘశాంతము నీ కాడిని మోయుచు నేర్చుకొందునే
నీ ప్రశాంత పవనాలు అణచెనే - నా వ్యామోహపు పొంగులన్నియు
నా ఓదార్పు నిధివి నీవే - నా ఆనంద క్షేత్రము నీవే
||పాడనా||

చ|| నీ ఆలయమై నీ మహిమను నేను కప్పుకొంటినే
నీ తైలాభిషేకము నిండెనే - నా అంతరంగమంతయును
నా మానసవీణవు నీవే - నా ఆరాధన పల్లకి నీవే
||పాడనా||

# 151. స్తుతి గానమే పాడనా

ప|| స్తుతి గానమే పాడనా! జయగీతమే పాడనా
నా ఆధారమైయున్న యేసయ్యా నీకు
కృతజ్ఞుడనై - జీవితమంతయు సాక్షినై యుందును!

చ|| నమ్మదగినవి నీ న్యాయవిధులు
మేలిమి బంగారు కంటే - ఎంతో కోరదగినవి
నీ ధర్మాసనము - నా హృదయములో
స్థాపించబడియున్నది - పరిశుద్ధాత్మునిచే ||స్తుతి||

చ|| శ్రేష్టమైనవి నీవిచ్చు వరములు
లౌకికజ్ఞానము కంటే - ఎంతో ఉపయుక్తమైనవి
నీ శ్రేష్టమైన - పరిచర్యలకై
కృపావరములతో నను - అలంకరించితివే ||స్తుతి||

చ|| నూతనమైనది నీ జీవమార్గము
విశాల మార్గము కంటే ఎంతో ఆశింపదగినది
నీ సింహాసనము - నను చేర్చుటకై
నాతో నీవుంటివే - నా గురి నీవైతివే ||స్తుతి||

# 152. శాశ్వతమైనది నీతో నాకున్న

ప|| శాశ్వతమైనది నీతో నాకున్న అనుబంధము
మరువలేనిది నాపై నీకున్న అనురాగము
యేసయ్యా! నీ నామస్మరణయే - నా శ్వాసనిశ్వాసలాయెనే

చ|| సంధ్యారాగము వినిపించినావు
నా హృదయవీణను సవరించినావు
నా చీకటి బ్రతుకును వెలిగించినావు
నా నోట మృదువైన మాటలు - పలికించినావు
||శాశ్వత||

చ|| నా విలాపరాగాలు నీవు విన్నావు
వేకువ చుక్కవై దర్శించినావు
అపవాది ఉరుల నుండి విడిపించినావు
శత్రువులను మిత్రులుగా - మార్చియున్నావు ||శాశ్వత||

# 153. అడగక మునుపే

ప|| అడగక మునుపే నా అక్కరలన్నియు ఎరిగిన వాడవు
అడిగిన వాటికంటే అత్యధికముగా చేయుచున్నావు
యేసయ్యా నీ కృప పొందుటకు నాలో ఏమున్నదని?

చ|| నాకు సహాయము చేయుటకై - నీ దక్షిణ హస్తము చాపితివే
సత్య సాక్షిగా నేనుండుటకై - ఉపకారములెన్నో చేసితివే
హల్లెలూయ - ఉపకారములెన్నో చేసితివే ||అడగక||

చ|| నాకు దీర్ఘాయువునిచ్చుటకే - నీ హితోపదేశము పంపితివే
నిత్యజీవము నేపొందుటకు - పునరుత్థానము నొందితివే
హల్లెలూయ - పునరుత్థానము నొందితివే ||అడగక||

చ|| నాకు ఐశ్వర్యమునిచ్చుటకే - నీ మహిమైశ్వర్యము విడిచితివే
మహిమలో నీతో నేనుండుటకే - మహిమాత్మతో నన్ను నింపితివే
హల్లెలూయ - మహిమాత్మతో నన్ను నింపితివే ||అడగక||

# 154. సర్వాధికారివి

ప|| సర్వాధికారివి సర్వజ్ఞుడవు సంపూర్ణ సత్య స్వరూపివి నీవు
దివిలోనున్న ఆనందమును ధరణిలో నేను అనుభవింప
మహిమాత్మతో నను నింపితివా

చ|| అతిసుందరుడా నా స్తుతి సదయుడ
కోటి సూర్య కాంతులైనా నీతో సమమగునా
ఎనలేనే నీ ఘన కార్యములు తలచి
స్తుతించుచు నిను నే మహిమపరతును ||సర్వాధి||

చ|| బలశౌర్యముగల నా యేసయ్యా
శతకోటి సైన్యములైనా నీకు సాటి అగుదురా
మారవే నీ సాహసకార్యములు యెన్నడు
ధైర్యముగా నిను వెంబడింతును ||సర్వాధి||

చ|| సర్వజగద్రక్షకుడా - లోక రాజ్య పాలక
భూరాజులెవ్వరినైన నీతో పోల్చగలనా
బలమైన నీ రాజ్యస్థాపనకై నిలిచి
నిరీక్షణతో నే సాగిపోదును ||సర్వాధి||

## 155. నా స్తుతులపైన

ప|| నా స్తుతులపైన నివసించువాడా - నా అంతరంగికుడా యేసయ్యా
నీవు నా పక్షమై యున్నావు గనుకే - జయమే జయమే ఎల్లవేళ జయమే

చ|| నన్ను నిర్మించిన రీతి తలచగ ఎంతో ఆశ్చర్యమే
అవి నా ఊహకే వింతైనది
ఎరుపెక్కిన శత్రువుల చూపునుండి తప్పించి ఎనలేని
ప్రేమను నాపై కురిపించావు ||నా||

చ|| ద్రాక్షవల్లి అయిన నీలోనే - బహుగా వేరుపారగా
నీతో మధురమైన ఫలములియ్యనా
ఉన్నతస్థలములపై నాకు స్థానమిచ్చితివి
విజయుడా నీ కృపచాలును నా జీవితాన
||నా||

చ|| నీతో యాత్రచేయు మార్గములు - ఎంతో రమ్యమైనవి
అవి నాకెంతో ప్రియమైనవి
నీ మహిమను కొనియాడు పరిశుద్ధులతో నిలిచి
పదితంతుల సితారతో నిన్నే కీర్తించెద
||నా||

## 156. ప్రభువా నీ కలువరి

ప|| ప్రభువా నీ కలువరి త్యాగము చూపెనే నీ పరిపూర్ణతను
నాలో సత్క్రియలు ప్రారంభించిన ఆల్ఫా ఒమెగవు నీవైతివే

చ|| నీ రక్షణయే ప్రాకారములని
ప్రఖ్యాతియే నాకు గుమ్మములని తెలిపి
లోకములో నుండి నను వేరు చేసినది నీ దయా సంకల్పమే
||ప్రభువా||

చ|| జీవపు వెలుగుగా నను మార్చుటకే
పరిశుద్ధాత్మను నాకోసగితివే
శాశ్వత రాజ్యముకై నను నియమించినది నీ అనాది సంకల్పమే
||ప్రభువా||

చ|| సంపూర్ణునిగా నను మార్చుటకే
శ్రమలలో నీ కృప నిండుగ నిచ్చితివే
పరిపూర్ణ శాంతితో నను కాచుటయే నీ నిత్య సంకల్పమే
||ప్రభువా||

# 157. దేవా నా ఆర్త

ప|| దేవా నా ఆర్తధ్వని వినవా

నేనేల దూరమైతిని - కృప చూపవా నీ దరికి చేర్చుకొనవా

చ|| గాలివాన హోరులో - గమ్యమెటో కానరాక

గురియైన నినుచేర - పరితపించుచున్నాను

ఆదరణయైనను - ఆరోగ్యమైనను - ఆనందమైనను నీవేగదా

||దేవా||

చ|| అంతరంగ సమరములో - ఆశలెన్నో విఫలము కాగ

శరణుకోర నినుచేర - తల్లడిల్లుచున్నాను

ఆధారమైనను - ఆశ్రయమైనను - ఆరాధనైనను నీవేగదా

||దేవా||

# 158. ఆశ్రయదుర్గమా

ప|| ఆశ్రయదుర్గమా నా యేసయ్యా
నవ జీవన మార్గమున నన్ను నడిపించుమా!
ఊహించలేనే - నీ కృపలేని క్షణమును
కోపించుచునే వాత్సల్యము నాపై చూపినావే

చ|| లోకమర్యాదలు మమకారాలు గతించి పోవునే
ఆత్మీయులతో అక్షయఅనుబంధం అనుగ్రహించితివే
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ||ఆశ్రయ||

చ|| నాతో నీవు చేసిన నిబంధనలన్నియు నెరవేర్చుచుంటివే
నీతో చేసిన తీర్మానములు స్థిరపరచితివే
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ||ఆశ్రయ||

చ|| పరవాసినైతిని వాగ్దానములకు వారసత్వమున్నను
నీ శిక్షణలో అణకువతోనే నీ కృపపొందెద
అందుకే ఈ స్తుతి ఘన మహిమల స్తోత్రాంజలి ||ఆశ్రయ||

చ|| నిత్యనివాసినై నీ ముఖము చూచుచు పరవసించెదనే
ఈ నిరీక్షణయే ఉత్తేజము నాలో కలిగించుచున్నది
స్తుతిఘన మహిమలు నీకే చెల్లును నా యేసయ్యా
హల్లేలూయా - హల్లేలూయా - హల్లేలూయా! ||ఆశ్రయ||

# 159. సర్వలోక నివాసులారా

ప|| సర్వలోక నివాసులారా - సర్వాధికారిని కీర్తించెదము రారండి
యెహోవా ఏతెంచెను - తన పరిశుద్ధ ఆలయములో
మన సంతోషము - పరిపూర్ణము చేయు
శాంతి సదనములో నివసింతుము

ప|| కరుణా కటాక్షము పాపవిమోచన
యేసయ్యలోనే ఉన్నవి
విలువైన రక్షణ అలంకారముతో
దేదీప్యమానమై ప్రకాశించెదము ||సర్వలోక||

చ|| ఘనతా ప్రభావము విజ్ఞాన సంపదలు
మన దేవుని సన్నిధిలో ఉన్నవి
పరిశుద్ధమైన అలంకారముతో
కృతజ్ఞత స్తుతులతో ప్రవేశించెదము ||సర్వలోక||

చ|| సమృద్ధి జీవము సమైక్య సునాదము
జ్యేష్ఠుల సంఘములో ఉన్నవి
మృదువైన అక్షయ అలంకారముతో
సద్భక్తితో సాగిపోదము ||సర్వలోక||

# 160. సర్వయుగములలో

ప|| సర్వయుగములలో సజీవుడవు
సరిపోల్చగలనా నీ సామర్ధ్యమును
కొనియాడా దగినది నీ దివ్యతేజం
నా ధ్యానం - నా ప్రాణం - నీవే యేసయ్యా

చ|| ప్రేమతో ప్రాణమును అర్పించినావు
శ్రమల సంకెళ్ళైన శత్రువును కరుణించువాడవు నీవే
శూరులు నీ యెదుట వీరులు కారెన్నడు
జగతిని జయించిన జయశీలుడా ||సర్వ||

చ|| స్తుతులతో దుర్గము స్థాపించువాడవు
శృంగధ్వనులతో సైన్యము నడిపించువాడవు నీవే
నీయందు ధైర్యమును నే పొందుకొనెదను
మరణము గెలిచిన బహుధీరుడా ||సర్వ||

చ|| కృపలతో రాజ్యమును స్థిరపరచు నీవు
బహుతరములకు శోభాతిశయముగా జేసితివి నన్ను
నెమ్మది కలిగించే నీ బాహుబలముతో
శత్రువునణచిన బహుశూరుడా ||సర్వ||

## 161. రాజాధి రాజ

ప|| రాజాధిరాజ రావికోటి తేజ
రమణీయ సామ్రాజ్య పరిపాలకా
విడువని కృప నాలో స్థాపించెనే
సీయోనులో నున్న స్తుతుల సింహాసనమును

చ|| వర్ణనకందని పరిపూర్ణమైన - నీ
మహిమస్వరూపమును నాకొరకే త్యాగము చేసి
కృపాసత్యములతో కాపాడుచున్నావు
దినమెల్ల నీ కీర్తి మహిమలను నేను ప్రకటించెద ||రాజా||

చ|| ఊహలకందని ఉన్నతమైన - నీ
ఉద్దేశ్యములను నాయెడల సఫల పరచి
ఊరేగించుచున్నావు విజయోత్సవముతో
యేసయ్య నీకన్న తోడెవ్వరు లేరు ఈ ధరణిలో ||రాజా||

చ|| మకుటము ధరించిన మహారాజువై - నీ
సౌభాగ్యమును నాకొరకే సిద్ధపరచితివి
నీ పరిశుద్ధమైన మార్గములో నడిచి
నీ సాక్షినై కాంక్షతో పాడెద స్తోత్ర సంకీర్తనలే ||రాజా||

# 162. షారోను వనములో

ప|| షారోను వనములో పూసిన పుష్పమై
లోయలలో పుట్టిన వల్లీ పద్మమునై
నీ ప్రేమాతిశయమునే నిత్యము కీర్తించుచు
ఆనందమయమై నన్నే మరచితిని

చ|| సుకుమారమైన వదనము నీది
స్పటికమువలె చల్లనైన హృదయము నీది
మధురమైన నీ మాటల సవ్వడి వినగా
నిన్ను చూడ ఆశలెన్నో మనసు నిండెనే
ప్రభువా నిన్ను చేరనా ||షారోను||

చ|| సర్వోన్నతమైన రాజ్యము నీది
సొగసైన సంబరాల నగరము నీది
న్యాయమైన నీ పాలన విధులు చూడగా
నిన్ను చేర జనసంద్రము ఆశ చెందునే
ప్రభువా నిన్ను మరతునా ||షారోను||

చ|| సాత్వీకమైన పరిచర్యలు నీవి
సూర్యకాంతి మయమైన వరములు నీవి
పరిమళించు పుష్పమునై నిన్ను చూపనా
ప్రీతి పాత్రనై భువిలో నిన్నే చాటనా
ప్రభువా కృపతో నింపుమా ||షారోను||

# 163. ఆత్మ పరిశుద్ధాత్ముడా

ప|| ఆత్మ పరిశుద్ధాత్ముడా - నాలో నివసించుము
జీవింపజేసే సత్యస్వరూపుడా - నీతో నడిపించుము
నా ప్రాణ ఆత్మ శరీరమును
యేసయ్య రాకకై సిద్ధపరచుము

చ|| నిర్జీవమైన నా జీవితములో - నిరీక్షణ కలిగించితివి
లెక్కింపశక్యముగాని - సైన్యములో నను నిలిపితివి
నాలో నివసించుము - నీతో నడిపించుము ||ఆత్మ||

చ|| పెంతెకోస్తు దినమందున - బలముగ దిగివచ్చితివి
అన్యభాషలు మాట్లాడుటకు - వాక్ శక్తి నొసగితివి
నాలో నివసించుము - నీతో నడిపించుము ||ఆత్మ||

చ|| ప్రియునికి కలిగిన సంపూర్ణతలు - నా యందు ఏర్పరచుటకే
ఆరోగ్యకరమైన ఉపదేశములో - కృపతో స్థిరపరచితివి
నాలో నివసించుము - నీతో నడిపించుము ||ఆత్మ||

# 164. నాలోన అణువణున

ప|| నాలోన అణువణువున నీవని
నీలోన నన్ను దాచినది శాశ్వతమైన కృపయేనని
యేసయ్యా నీ అపురూపమైన
ప్రతిరూపమునై ఆరాధించెదను

చ|| అరుణోదయ దర్శనమిచ్చి
ఆవేదనలు తొలగించితివి
అమృతజల్లులు కురిపించే - ఆనందగానాలు పాడుచునే
కలిగియుందునే - నీ దైవత్వమే ||నాలోన||

చ|| ఇమ్మానుయేలుగా తోడైయుండి
ఇంపైన నైవేద్యముగ మార్చితివి
ఈ పరిచర్యలో నేను - వాగ్ధానఫలములు పొందుకొని
ధరించుకుందునే - నీ దీనత్వమే ||నాలోన||

చ|| వివేక హృదయము అనుగ్రహించి
విజయపథములో నడిపించెదవు
వినయ భయభక్తితో నేను - నిశ్చల రాజ్యము పొందుటకు
స్మరించుకొందునే - నీ అమరత్వమే ||నాలోన||

# 165. యేసయ్యా నను కోరుకున్న

ప|| యేసయ్యా! నను కోరుకున్న నిజస్నేహితుడా
నీ యౌవ్వన రక్తము కార్చి - నీ ప్రేమ ప్రపంచములో చేర్చినావు
నిను వీడి జీవింప నా తరమా!
నిను ఆరాధింప నా బలమా!!
మది మందిరాన కొలువైనా నా వరమా!!!

చ|| నా పూర్ణ హృదయముతో నిను వెదకితిని
నీ ఆజ్ఞలను విడచి నన్ను తిరుగనియ్యకుము
ధైర్యమునిచ్చే - నీ వాక్యముతో
నీ బలమును పొంది - దుష్టుని ఎదురింతును ||యేసయ్యా||

చ|| నా గురి గమ్యమైన నిను చేరుటకు
ఈ లోక నటనలు చూచి - నన్ను మురిసిపోనివ్వకు
పొందబోవు - బహుమానముకై
నా సిలువను మోయుచు - నిను వెంబడించెదను ||యేసయ్యా||

చ|| నీ సంపూర్ణ సమర్పణయే లోక కళ్యాణము
నీ శక్తి సంపన్నతలే - ఇల ముక్తి ప్రసన్నతలు
మహనీయమైన - నీ పవిత్రతను
నా జీవితమంతయు ఘనముగ ప్రకటింతును ||యేసయ్యా||

## 166. సద్గుణ శీలుడా

ప|| సద్గుణ శీలుడా నీవే పూజ్యుడవు
స్తుతి ఆరాధనకు నీవే యోగ్యుడవు
సత్య ప్రమాణముతో శాశ్వత కృపనిచ్చి
నీ ప్రియుని స్వాస్థ్యము నాకిచ్చితివి
యేసయ్యా నీ సంకల్పమే ఇది నాపై నీకున్న అనురాగమే

చ|| సిలువ సునాదమును నా శ్రమ దినమున
మధుర గీతికగ మదిలో వినిపించి
సిలువలో దాగిన సర్వసంపదలిచ్చి
కాంతిమయముగ కనపరచితివే నీ ఆత్మ శక్తితో ||సద్గుణ||

చ|| నా తోడు నీడవై మరపురాని
మహోప కార్యములు నాకై చేసి
చీకటి దాచిన - వేకువగా మార్చి
బలమైన జనముగ నిర్ధారించితివి నీ కీర్తి కొరకే ||సద్గుణ||

చ|| నా మంచి కాపరివై మమతా సమతలు
మనోహర స్థలములలో నాకనుగ్రహించి
మారా దాచిన మధురము నాకిచ్చి
నడిపించుచున్నావు సురక్షితముగ నన్ను ఆద్యంతమై ||సద్గుణ||

## 167. అనురాగాలు

ప|| అనురాగాలు కురిపించే నీ ప్రేమ తలచి
అరుదైన రాగాలనే స్వరపరచి
ఆనందగానాలే సప్తస్వరాలుగా నేపాడనా
యేసయ్యా నా హృదయసీమను ఏలుమయా
నీ దివ్య సన్నిధి చాలునయా

చ|| నీజ్ఞాన ఆత్మయే వికసింపజేసెను నన్ను
సర్వ సత్యములో నేనడచుటకు
మరపురాని మనుజాశలను విడచి
మనసారకొనియాడి జీవించెద ఇక నీకోసమే ||అను||

చ|| అపురూపదర్శనమే బలపరచుచున్నది నన్ను
వెనుదిరిగి చూడక పోరాడుటకు
ఆశ్చర్యకరమైన నీ కృపపొంది
కడవరకు నీ కాడి నేమోయుట నా తుది నిర్ణయమే ||అను||

చ|| నీనీతి నియమములే నడిపించుచున్నవి నన్ను
స్వర్ణకాంతిమయమైన నగరము కొరకు
అమూల్యమైన విశ్వాసము పొంది
అనుక్షణము నిన్నుతలచి హర్షించెనే నాలో నా ప్రాణమే ||అను||

## 168. సాత్వీకుడా

ప|| సాత్వీకుడా దీనులను కరుణించే నా యేసయ్యా
సమ్మతి కలిగిన మనస్సుతో నిమ్మళముగ నేను బ్రతుకుటకు
సమృద్ధియైన కృపతో నింపుము
నిత్యము నీ సన్నిధిలో నన్ను నిలుపుము

చ|| ఈర్ష్యా ద్వేషాలతో పాడైన పుడమిపై
నిలువనీడకరువై శిలువపై ఒంటరయ్యావు
అల్ప కాల శ్రమలకే అలసిన నాహృదయములో
సహనము కలిగించి నడుపుము నను తుదివరకు ||సాత్వీ||

చ|| కలతల కెరటాలలో నా తోడుగ నిలిచావు
ఉప్పొంగిన సంద్రమే నిమ్మళమై మౌనమూనింది
గుండెలో నిండిన స్తుతినొందే పూజ్యుడా
మమకారపు గుడిలో నిన్నే కొలిచెదనయ్యా ||సాత్వీ||

# 169. నిండు మనస్సుతో

ప|| నిండుమనస్సుతో నిన్నే ఆరాధించుట నీ సంకల్పం
మేలుచేయు నీ వలెనే బలమొందుట నా భాగ్యం
మనోహరమే నిన్ను స్తుతించుట
మాధుర్యమే నీ కృప ధ్యానించుట

చ|| నీ పరాక్రమ కార్యములు ఎన్నెన్నో అనుభవించాను
దివారాత్రులు నన్ను కాయుటకు నాకు కేడెమై నిలిచావు
అందుకో నా దీన స్తుతిపాత్రను సర్వశక్తుడా నా యేసయ్యా ||నిండు||

చ|| నీ కృపలోనే నిలుచుటకు నేనొక వరమును అడిగితిని
నా మనవులు మానక అంగీకరించి దీవెన ద్వారము తెరచితివి
నీ కోసమే నా స్తుతుల హృదయార్పణ ఆరాధ్యుడా నా యేసయ్యా
||నిండు||

చ|| సర్వసృష్టి సౌందర్యమంతయు నీ కీర్తినే ప్రకటించుచుండగా
వేలాది దూతల సైన్యములు నీ మహిమను కొనియాడుచుండగా
నా స్తుతి సింహాసనమునే కోరితివి పరిశుద్ధుడా నా యేసయ్యా
||నిండు||

# 170. నీ బాహు బలము

ప|| నీ బాహు బలము ఎన్నడైన దూరమాయెనా?
నిత్య జీవమిచ్చు నీదు వాక్కు ఎప్పుడైనా మూగబోయెనా?
నిర్మల హృదయుడా నా దీపము వెలిగించితివి
యేసయ్యా అపారమైనది నాపై నీకున్న అత్యున్నత ప్రేమ

చ|| ఇంత గొప్ప రక్షణ కోటలో నను నిలిపితివి
దహించు అగ్నిగా నిలిచి విరోధిబాణములను తప్పించితివి
అవమానించిన వారే అభిమానమును పంచగా
ఆనంద సంకేతమే ఈరక్షణ గీతం ||నీ బాహు||

చ|| సారవంతమైన తోటలో నను నాటితివి
సర్వాధికారిగా తోడై రోగ మరణభీతినే తొలగించితివి
చీకటి కమ్మిన మబ్బులే కురిసెను దీవన వర్షమై
ఇంత గొప్ప కృపను గూర్చి ఏమని వివరింతును ||నీ బాహు||

చ|| విశ్వాస వీరుల జాడలో నను నడిపించుచూ
పుటమువేసియున్నావు సంపూర్ణ పరిశుద్ధత నేపొందుటకు
శ్రమనొందిన యేండ్ల కొలది సమృద్ధిని నాకిచ్చెదవు
గొప్ప సాక్షి సంఘమై శిలువను ప్రకటింతును ||నీ బాహు||

# 171. ఆర్భాటముతో

ప|| ఆర్భాటముతో ప్రధాన దూత శబ్దముతో దేవుని బూరతో
మహిమలో ప్రభువు తన స్వాస్థ్యముకై త్వరగా రానై యున్నాడు

చ|| అరుదెంచెను నవవసంతము చిగురించుచున్నది అంజూరము
అనుకొనని ఘడియలో ప్రత్యక్షమగును మేఘాలపై మన ప్రియుడు
ఒపికకలిగి ఆత్మ ఫలమును ఫలించెదము ప్రభు కొరకే ||ఆర్భా||

చ|| పరిశుద్ధతలో సంపూర్ణులమై ప్రభువు వలె మార్పునొందెదము
సూర్యచంద్రులు అక్కరలేని సీయోను నగరమునందు
గొర్రెపిల్ల దీపకాంతిలో ప్రకాశించెదము ||ఆర్భా||

చ|| వధువుసంఘముగ ప్రభువుతో కలిసి నిత్యమ నివాసముండెదము
ఆహా ఎంతో సొగసైన వైభవమైన పన్నెండు గుమ్మముల నగరములో
యుగయుగాలు మన ప్రాణప్రియునితో లీనమైపోదుము
||ఆర్భా||

# 172. అల్ఫా ఒమేగయైన

ప|| అల్ఫాఒమేగయైన మహిమాన్వితుడా
అద్వితీయ సత్యవంతుడా నిరంతరం స్తోత్రార్హుడా
రాత్రిలో కాంతి కిరణమా! పగటిలో కృపానిలయమా!
ముదిమివరకు నన్నాదరించే సత్యవాక్యమా
నాతో స్నేహమై నా సౌఖ్యమై నను నడిపించే నా యేసయ్యా

చ|| కనికరపూర్ణుడా! నీ కృప బాహుళ్యమే
ఉన్నతముగ నిను ఆరాధించుటకు
అనుక్షణమున నీ ముఖకాంతిలో నిలిపి
నూతన వసంతములో చేర్చెను
జీవించెద నీకొరకే - హర్షించెద నీలోనే ||అల్ఫా||

చ|| తేజోమయుడా! నీ దివ్య సంకల్పమే
ఆశ్చర్యకరమైన వెలుగులో నడుపుటకు
ఆశనిరాశల వలయాలు తప్పించి
అగ్ని జ్వాలగ నను చేసెను
నా స్తుతి కీర్తన నీవే - నా స్తుతి ఆరాధన నీకే ||అల్ఫా||

చ|| నిజ స్నేహితుడా! నీ స్నేహ మాధుర్యమే
శుభసూచనగా నను నిలుపుటకు
అంతులేని అగాధాలు దాటించి
అందని శిఖరాలు ఎక్కించెను
నా చెలిమి నీతోనే - నా కలిమి నీలోనే ||అల్ఫా||

# 173. దయగల హృదయుడవు

ప|| దయగల హృదయుడవు నీ స్వాస్థ్యమును ఎన్నడు ఎడబాయవు
ఎడారిలో ఊటలను జలరాసులలో త్రోవలు ఏర్పరచువాడవు
సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కొనియాడును

చ|| సత్యస్వరూపి నీ దివ్య వాక్యమే నాకు జీవమార్గము
సారము వెదజల్లు నీ జాడలే నాకు జీవన గమనము
శ్రేష్టమైన ఉపదేశముతో - జీవము గలిగిన సంఘములో
నింపుచున్నావు దీవెనలతో నను - నడుపుచున్నావు సమృద్ధితో

చ|| పరిశుద్ధుడా నీ దివ్య యోచనలే నాకు ఎంతో ఉత్తమము
పరిశుద్ధుల సహవాసమే నాకు క్షేమాధారము
విస్వాసమందు నిలకడగా - నీ రాకడ వరకు మెలకువగా
విసుగక నిత్యము ప్రార్ధింతును - నిను నిశ్చలమైన నిరీక్షణతో

చ|| పరిపూర్ణుడా నీ దివ్య చిత్తమే నాకు జీవాహారము
పరవాసిగా జీవించుటే నాకు నిత్య సంతోషము
ఆశ్రయమైనది నీ నామమే - సజీవమైనది నీ త్యాగమే
ఆరాధింతును నా యేసయ్యా - నిత్యము కీర్తించి ఘనపరతును

## 174. సృష్టి కర్తవైన

ప|| సృష్టికర్తవైన యెహోవా
నీ చేతి పనియైన నాపై ఎందుకింత ప్రేమ
మంటికి రూపమిచ్చినావు - మహిమలో స్థానమిచ్చినావు
నాలో నిన్ను చూశావు - నీలో నన్ను దాచావు
నిస్వార్ధమైన నీ ప్రేమ - మరణము కంటే బలమైనది నీ ప్రేమ

చ|| ఏ కాంతి లేని నిశీధిలో - ఏ తోడులేని విషాదపు వీధులలో
ఎన్నో అపాయపు అంచులలో - నన్నాధరించిన నా కన్నతండ్రివి
యేసయ్యా నను అనాధగ విడువక
నీలాంజనములతో నాకు పునాదులు వేసితివే

చ|| నిస్సారమైన నా జీవితములో- నిట్టూర్పులే నన్ను దినమెల్ల వేధించగా
నశించిపోతున్న నన్ను వెదికి వచ్చి - నన్నాకర్షించిన ప్రేమ మూర్తివి
యేసయ్యా నను కృపతో బలపరచి
ఉల్లాస వస్త్రములను నాకు ధరింపచేసితివి

## 175. వేల్పులలో బహు ఘనుడా

ప|| వేల్పులలో బహుఘనుడా - యేసయ్యా
నిను సేవించు వారిని - ఘనపరతువు
నిను ప్రేమించు వారికి సమస్తము - సమకూర్చి జరిగింతువు
నీయందు భయభక్తి గల వారికి - శాశ్వత కృప నిచ్చెదవు

చ|| సుందరుడైన యోసేపును - అంధకార బంధువర్గాలలో
పవిత్రునిగ నిలిపావు - ఫలించెడి కొమ్మగ చేసావు
మెరుగుపెట్టి నను దాచావు - నీ అమ్ముల పొదిలో
ఘనవిజయము నిచ్చుటకొరకే - తగిన సమయములో

చ|| ఉత్తముడైన దావీదును - ఇరుకులేని విశాల స్థలములో
ఉన్నత కృపతో నింపావు - ఊహించని స్థితిలో నిలిపావు
విలువపెట్టి నను కొన్నావు - నీ అమూల్యమైన రక్తముతో
నిత్య జీవమునిచ్చుట కొరకు - మహిమ రాజ్యములో

చ|| పామరుడైన సీమోనును - కొలతలేని ఆత్మాభిషేకముతో
అజ్ఞానము తొలగించావు - విజ్ఞాన సంపదనిచ్చావు
పేరుపెట్టి నను పిలిచావు - నిను పోలినడచుటకు
చెప్ప శక్యముకాని ప్రహర్షముతో - నిను స్తుతించెదను

# 176. జీవించుచున్నది

ప|| జీవించుచున్నది నేను కాదు
క్రీస్తుతో నేను సిలువ వేయబడినాను
క్రీస్తే నాలో జీవించుచున్నాడు

చ|| నేను నా సొత్తు కానే కాను
క్రయధనముతో క్రీస్తు కొన్నాడు నన్ను
నా చిత్తమెన్నడు నాలో నెరవేరలేదు
యేసయ్యా చిత్తమేనాలో నెరవేరుచున్నది

చ|| యుద్ధము నాది కానేకాదు
యుద్ధము యేసయ్యదే నా పక్షమున
జయమసలే నాది కానే కాదు
యేసయ్య నా పక్షమున జయమిచ్చినాడు

చ|| లోకమునాది కానేకాదు
యాత్రికుడను పరదేశిని
నాకు నివాసము లేనేలేదు
యేసయ్య నివాసము నాకిచ్చినాడు

## 177. నీతి న్యాయములు జరిగించు

ప|| నీతి న్యాయములు జరిగించు నా యేసయ్యా
నిత్య జీవార్ధమైన నీ శాసనములు
వృద్ధి చేసితివి పరిశుద్ధ జనముగ నీ ప్రియమైన స్వాస్థ్యమును
రద్దు చేసితివి ప్రతివాది తంత్రములను నీ రాజదండముతో

చ|| ప్రతి వాగ్దానము నా కొరకేనని
ప్రతి స్థలమందు నా తోడై కాపాడుచున్నావు నీవు
నిత్యమైన కృపతో నను బలపరచి
ఘనతను దీర్ఘాయువును దయ చేయువాడవు

చ|| పరిమళ వాసనగ నేనుండుటకు
పరిశుద్ధ తైలముతో నన్నభిషేకించియున్నావు నీవు
ప్రగతి పథములో నను నడిపించి
ప్రఖ్యాతిని మంచి పేరును కలిగించువాడవు

చ|| నిత్య సియోనులో నీతో నిలుచుటకు
నిత్య నిబంధనను నాతో స్థిరపరచుచున్నావు నీవు
మహిమగలిగిన పాత్రగ ఉండుటకు
ప్రజ్ఞ వివేకములతో నను నింపువాడవు